



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 122 వెల : 4 గురువారం 17 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# సీఈసీ, ఈసీల నియామకంపై విచారణ

● మే 14న విచారణ వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** సీఈసీ, ఈసీల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మే 14వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు- సుప్రీంకోర్టు బుధవారం వెల్లడించింది. ఓ పిటిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈ విషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయ స్థానానికి ఆయన విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై వచ్చే నెలలో విచారణ జరపనుంది. అదేరోజు భూసేకరణతో పాటు- అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. కాగా, కేంద్ర ప్రధా న ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ- నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# 30న అప్పన్న చందనోత్సవం

● కుటుంబసమేతంగా చంద్రబాబు హాజరు

● స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం




**విశాఖపట్నం,ఏప్రిల్16:** సింహాచలం దేవాలయంలో 30న చందనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు-దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా రానున్నట్లు ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆలయాలను పట్టించుకోలేదని, చందనోత్సవానికి ఈసారి చిన్న పొరపాటు- కూడా జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవం ఏర్పాట్లపై ముగ్గురు మంత్రులు, అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లు-, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 30న జరగనున్న చందనోత్సవానికి సీఎం చంద్రబాబు కుటుంబ వివరాలు 2లో

## సోనియా, రాహుల్‌లపై
# ఇడి కేసు

● నేడు ఇడి కార్యాలయం ముందు ధర్నా: పిసిసి



**హైదరాబాద్,ఏప్రిల్16:** సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జిషీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.




# సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్

● సిఫారసు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితు లయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుం డటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటిం చారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

- చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,ఏప్రిల్16:** వ్యవసాయ రంగం లో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరు లతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక వివరాలు 2లో

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

● మోడీకి భూములపై తప్పడు సమాచారం

● స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం: శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్16:** కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూము లపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూము లు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూల గొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసా ల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి
# చెంపపెట్టు

- కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి



వివరాలు 2లో

# తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

- ఈదురుగాలులతో వానలు పడే అవకాశం



**హైదరాబాద్,ఏప్రిల్16 :** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వివరాలు 2లో

# భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వివరాలు 2లో

# 15 మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

- చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 30న అప్పన్న చందనోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సమేతంగా హాజరవుతారు. ప్రభుత్వం తరఫున ఆయన పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. చందనోత్సవాన్ని ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహించబో తుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లో ఉన్న భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులు 30 శాతం పెరిగారు. చాలా వాటిని రాష్ట్ర పండగలుగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో చాలా తప్పిదాలు జరిగాయి. ఆలయాల అంతరాలయంలోకి వెళ్లి మరీ కొంతమంది వీడియోలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. ఇలా అంతరాలయంలో వీడియోలు తీయటం చాలా అరిష్టం. ఇలాంటి చేష్టలు వైసీపీ వాళ్లకే చెల్లుతాయి. ఈసారి చందనోత్సవంలో స్వామివారి దర్శనానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లు అనుమతించడం లేదని మంత్రి స్పష్టం చేశారు.

## 15 మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

**- ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం**

**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలిం చనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపా తంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభా గాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

## నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**- ఇద్దరిని అదపులోని తీసుకున్న పోలీసులు**

**హైదరాబాద్,ఏప్రిల్16:** భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వదిలిపెట్టడం లేదు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా డ్రగ్స్ సరఫరా కొత్తదారులు వెతుక్కుంటున్నారు. మత్తుపదార్థాలు సరఫరా చేస్తూ నమోదవుతున్న కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా మరోసారి డ్రగ్స్ పట్టుపడడం తీవ్ర కలకలం సృష్టించింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువైన అరకేజీ ఓజి కుష్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రతీక్ బట్‌తోపాటు చంద్రపాలక జయసూర్య అనే మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖురేషి తెలిపారు. నిందితుడు ప్రతీక్ బట్ ఓ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ మత్తుపదార్థాలు అమ్ముతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గ్రాము ఓజి కుష్ డ్రగ్‌ను రూ.3వేలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జయసూర్యకు ప్రతీక్ డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ప్రతీక్ నుంచి 500 గ్రాముల ఓజి కుష్ స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు వారిద్దరినీ అరెస్టు చేసినట్లు- చెప్పారు. నిందితుల నుంచి ఆరు గ్రాముల చరసి, ఆరు విదేశం మద్యం బాటిళ్లు, స్కోడా కారు, ఎలక్ట్రిక్రల్ వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు- కమిషనర్ ఖురేషి వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం ప్రతీక్ బట్ మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్టు- కమిషనర్ ఖురేషి తెలిపారు. ఓజి కుష్ అనేది గంజాయి కంటే 25 శాతం ఎక్కువ మత్తు ఇస్తుందని పేర్కొన్నారు. ఇది విదేశాల్లో ఎక్కువగా వినియోగిస్తుంటారని, గంజాయి లాగా దీన్ని పండించడానికి భూమి అవసరం లేదని చెప్పారు. భారతదేశంలో హిమాలయ పర్వతాల్లో ఓజి ఖుష్ పండించేందుకు అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ డ్రగ్ నీళ్లలోనే ఎక్కువగా పండుతుందని వెల్లడించారు. పట్టుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వీరినుంచి అమెరికాలోని

## వ్యవసాయరంగంలో ఏఐ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడలను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ాషuప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**● కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం ● మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్16:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల



ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్‌ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు-గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

**● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్16:** తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో 17 నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు- ప్రకటించారు. ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టు-బడి ఉందన్నారు.భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సుల ద్వారా, ప్రజలకు భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీనివాసరెడ్డి సిద్ధమయ్యారు. ఈ చట్టాన్ని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తారు. దీంతోపాటు- రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సులలో, ప్రజలు తమ భూములపై ఉన్న సమస్యలను, వివాదాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయవచ్చు. ఈ విధంగా, ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. వారి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. భూ భారతి చట్టం ప్రకారం, కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరించనున్నట్లు- ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రజలకు ఒక మంచి అవకాశం, ఎందుకంటే వారు తమ భూములపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ చట్టం ద్వారా తెలంగాణలో భూముల సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

## సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

**● 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు**

**● రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్,ఏప్రిల్16:** ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్‌ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.ఈ క్రమంలో ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్‌ఐ డైరెక్టర్, జీఎస్‌ఐ డిప్యూటీ- డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్‌వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్‌ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక

## అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

**● నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడించింది. గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు- తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ-జీఐఐసీ చేసే

## గురువారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పర్యటన వివరాలు

**హనుమకొండ :** ఉదయం 07:30 గం.లకు హాసన్పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు....ఉదయం 08:30 గం.లకు 65వ డివిజన్ పరిధిలోని ఎల్లపూర్ గ్రామంలో పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు..ఉదయం 09:00గం.లకు హాసన్పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు...మధ్యాహ్నం 12:30 గం.లకు ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు ఐనవోలు మండల రైతులకు భూభారతి చట్టం పై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు..మధ్యాహ్నం 03:30 గం.లకు 1వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 04:30 గం.లకు 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 05:30 గం.లకు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నందు ఇందిర మహిళశక్తి క్యాంటీన్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ గారితో కలిసి ప్రారంభించమన్నారు...కావున పై కార్యక్రమాలలో ఆయా మండలాల, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వివిధఅనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరుతున్నాము..

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...

**దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే...**
**రైతు భరోసా తో పాటు సన్నాలకు 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే...**
**రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...**



**వరంగల్ జిల్లా...** రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు తెలిపారు.... వర్ధన్నపేట పట్టణ కేంద్రం లో సౌజన్యంతో సొసైటీ (పాక్స్)వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గార్లతో కలిసి గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ప్రారంభించారు...అనంతరం వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఫిరంగి గడ్డ నందు మల్లికార్జున గ్రామీఖ్య సంఘం (ఐకెపి) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు... అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-....రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు...వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలను మరియు పాక్స్ కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని ఎమ్మెల్యే నాగరాజు గారు సూచించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఐకెపి నిర్వాహకులు జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే...

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**


**హనుమకొండ జిల్లా :** రైతులకు అండగా ఉంటూ, వారికీ ఆర్థికంగా తొడ్పాటు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు తెలిపారు.. ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామం లోని నందనం రైతు సేవా సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు గారితో కలిసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారికి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు...నందనం నుంచి కర్షకమిత్ర లోన్లు పొందిన వారికి చెక్కులను పంపిణీ చేశారు.....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:- ...రైతులకు మద్దతు ధర అందించాలే గొప్ప సంకల్పంతో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.అయినప్పటికీ అయినప్పటికీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర పెంచాలని, కనీసం 3000 వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య, నందనం రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ముమ్మర ఏర్పాట్లు

## గులాబీ రథసారథి ఏం చెబుతారో?

**హనుమకొండ :** పదేళ్ల పాలన.. 25 ఏళ్ల పార్టీ ప్రస్థానం.. రజతోత్సవసభకు జోరుగా ఏర్పాట్లు.. మళ్లీ పార్టీకి అనుకూల గాలులు వీస్తున్నాయంటూ గులాబీనాథుల కామెంట్స్.. మరి ఇప్పుడు అత్యంత గ్రాండ్ గా రజతోత్సవ సభను జరుపుకుంటోంది బీఆర్ఎస్ గులాబీ పార్టీ పాతికేళ్ల సంబరానికి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 1213 ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తుండగా.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి మొత్తంగా 10 లక్షల మందితో సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయడంపై ఫోకస్ పెట్టారు. ఉద్యమఖిల్లాల ఉమ్మడి వేదిక గులాబీ జెండాకు ఊపునిస్తుందా?రజతోత్సవ మహాసభపై ఉత్కంఠ! ఉద్యమఖిల్లాల ఉమ్మడి వేదిక గులాబీ జెండాకు ఊపునిస్తుందా?సవ్వాలే లేదు.. సభలు నిర్వహించడంలో ఇప్పటివరకు ఆ పార్టీని కొట్టినవారే లేరు. ఆవిర్భావం నుంచి ఉద్యమం దాకా.. ఉద్యమం నుంచి అధికారం దాకా.. భారీ బహిరంగసభలను సక్సెస్ చేయడంలో కారుపార్టీ ట్రాక్ రికార్డు వేరే లెవల్. అలాంటి పార్టీ ఇప్పుడు అధికారం కోల్పోయాక ఆవిర్భావ సంబరాలకు సిద్ధమవుతోంది. మరి, మరోసారి అక్కడే వేదికను సిద్ధం చేయడం వెనక కారణాలేంటి? ఎందుకు అదే ప్లేసును బీఆర్ఎస్ బాస్ ప్రిఫర్ చేస్తున్నారు?

14ఏళ్ల ఉద్యమం.. పదేళ్ల అధికారం.. ఇప్పుడు ప్రతిపక్షంగా కదనోత్సాహం.. మొత్తంగా గులాబీసేన 25వసంతాలు పూర్తి చేసుకుంటోంది. అధికార పార్టీగా పదేళ్లపాటు పండగలా ఆవిర్భావ వేడుకలు చేసుకున్న కారు పార్టీ.. ఇప్పుడు విపక్షంగా రజోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. ఉద్యమకాలం నుంచి సెంటిమెంటల్‌గా కలిసొచ్చిన వరంగల్, కరీంనగర్ జిల్లాలనే.. ఈ వేడుకలకు వేదికగా ఎంచుకున్న గులాబీపార్టీ.. అక్కడి నుంచే మరో అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకుంది. ఉమ్మడి జిల్లాల మధ్య పొలిమేరల్లోనే మహాసభ నిర్వహణకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఈసారి బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఉద్యమ పార్టీగా, అధికారపక్షంగా ఇంతకు ముందు ఒకెత్తు.. ఇప్పుడు ప్రతిపక్షంగా మరో ఎత్తు. అందులోనూ 25ఏళ్ల రజతోత్సవ పండగ. అందుకే, మహాసభ నిర్వహణ ద్వారా.. తెలంగాణ నలుమూలల నుంచి కార్యకర్తలను, ప్రజలను







రప్పించాలని చూస్తోంది గులాబీ సేన. అధికారంలో ఉండి ఉంటే ఆ రేంజ్ వేరేలా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతిపక్షంగా.. ఎన్నో అడ్డంకులను అధిగమించి అనుకున్న స్థాయిలో మహాసభను విజయవంతం చేయడం పెద్ద టాస్క్ అనే చెప్పాలి. అందుకే, బీఆర్ఎస్ సభ ఇప్పుడు అటు రాజకీయవర్గాల్లోనూ, ప్రజల్లోనూ హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే అన్ని జిల్లాల్లోనూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న గులాబీ హైకమాండ్ అధికారం ఉన్నా, లేకున్నా.. బహిరంగసభల నిర్వహణలో మనల్ని కొట్టేటోడు లేరన్నట్టుగా మనోధైర్యాన్ని పార్టీ శ్రేణుల్లో నింపే ప్రయత్నం చేస్తోంది.ఆవిర్భావం నుంచి నేటి దాకా.. ఎన్నో ఒడి దుడుకుల్ని చూసిన బీఆర్ఎస్‌కు.. ఓటములు కొత్తకాకపోవచ్చు. కానీ, ఇటీవల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన వరుస ఓటములు.. పార్టీ శ్రేణుల్లో తీవ్రనిరాశను నింపాయనే చెప్పాలి. అప్పట్నుంచి అధినేత కేసీఆర్ అడపాదడపా ఫామ్‌హౌజ్‌కు వచ్చిన నాయకులను ఉద్దేశించి మాట్లాడటమే తప్ప బయటకు మాత్రం రాలేదు. దీంతో ఏప్రిల్ 27న జరగబోయే పార్టీ 25 వసంతాల వేడుకలో ఆయన ఏం మాట్లాడబోతున్నారనే ఆసక్తి గులాబీ శ్రేణులతో పాటు, ప్రజలు, అటు ప్రత్యర్థివర్గాల్లోనూ వ్యక్తమవుతోంది.ఉద్యమ ఆరంభం నుంచి బీఆర్ఎస్‌కు వెన్నంటి నిలిచిన కరీంనగర్, వరంగల్ జిల్లాలంటే.. గులాబీసేనకు విపరీతమైన సెంటిమెంట్. ఏ ఉప ఎన్నికలు వచ్చినా.. ఏ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా.. ఇక్కణ్నుంచే సింహనాదం పూరించేవారు కేసీఆర్. గతంలో ఇక్కడ బీఆర్ఎస్ నిర్వహించిన సభలు సక్సెస్ అయిన తీరు కూడా అదే రుజువు చేస్తున్నాయ్. అందుకే అదే సెంటిమెంట్‌ను కంటిన్యూ చేస్తూ వరంగల్ కరీంనగర్ జిల్లాల పొలిమేరల్లోనే ఈ మహా బహిరంగసభకు సన్నాహాలు చేస్తోంది బీఆర్ఎస్. దీని ఏర్పాటు మొదలు నిర్వహణవరకు.. అన్ని బాధ్యతలూ వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలకు అప్పగించిన అధినేత.. ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నారు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండటంతో.. ఈ మహాసభ కు మంచి బూస్టింగ్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సెంటిమెంట్ ప్లేసులో సభ.. కొత్తగా వచ్చిన కష్టాలనుంచి గట్టెక్కిస్తుందా అన్నది కూడా ఆసక్తిరపుతోంది. మరో భారీ విజయానికి ఇక్కడే నాందివేసుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు, ఆ పార్టీ శ్రేణులకు.. అధినేత ఏం చెబుతారో, తదనంతర రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

## నూతనంగా మోటర్ ఏర్పాటు



**వరంగల్ జిల్లా....** వర్ధన్నపేట మండల పరిధిలోని కాశగూడెం గ్రామస్తులు గ్రామంలో పాత మోటర్ చెడిపోయి త్రాగునీరు సమస్య ఉందని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారి దృష్టికి తీసుకొని రాగానే వారు తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి గ్రామంలో త్రాగునీటి కోసం ఉన్న ఒక బోర్ కి నూతనంగా మోటర్ ఏర్పాటు చేయించారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే నాగరాజు గారు తక్షణమే స్పందించి బోరుకు నూతన మోటర్ ఏర్పాటు చేయించి తాగునీటి సమస్యను పరిష్కారం చేసినందుకు కాశగూడెం గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు....

## శ్రీ శ్రీ కళాశాల ఇంటర్ ఫలితాల ప్రభంజనం

**పూర్వ విద్యార్థి ఇస్రో శాస్త్రవేత్తగా మిద్దె జాన్ కుమార్**






**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలో అత్యంత ప్రతిష్టాత్మిక నిర్వహిస్తున్న సహృదయులు త్రిమూర్తులైన కళాశాల డైరెక్టర్స్ నెక్కళపు వెంకటేశ్వరరావు (వెంకట్ ),మద్దిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సి హెచ్ రాజేంద్రప్రసాద్,భీమిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సారథ్యంలో ఎందరో విద్యార్థిని విద్యార్థులు ఈ శ్రీ శ్రీ కళాశాలలో చదువుకొని అత్యుత్తమ శిఖరాలను అందుకునేందుకు సోపానాలు అందించి ంచే ఒకే ఒక్క విద్యా సంస్థ శ్రీ శ్రీ కళాశాల ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు కొండపర్వ గ్రామానికి చెందిన మిద్దె జాన్ కుమార్ ఇస్రోలో సీనియర్ శాస్త్ర వేత్తగా పని చేయటం అందరికీ తెలిసిందే ఇలాంటి మరెందరో ఈ కళాశాలలో చదువుకొని తద్వారా కుటుంబానికి జన్మ స్థలానికి వన్నె తెచ్చిన విద్యార్థిని విద్యార్థులను అందించిన ఘనత కలిగిన విద్యాలయం మీ చిన్నారులను చేర్పించి బావి భారత పౌరులుగా తీర్చిద్ది విద్యా యొక్క ఆవశ్యకత అన్ని రకాల సకల సౌకర్యాలు అందించే చక్కని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పరివేక్షణలో ప్రతిభా వంతులైన యాజమాన్య సంర క్షణలో మీ పిల్లలను చేర్పించి భవిషత్తు అందించాలని ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాలు తెలియచేసారు మొన్న విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్ద సంఖ్యలో ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీ శ్రీ కళాశాల విద్యా కుసుమాలు సాధించిన ఘనత తెలిసిందే,అంతే కాకుండా నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీ శ్రీ కళాశాల యాజమాన్యంలో మీ విద్యార్థిని విద్యార్థులను చేర్పించి బావి భారత పౌరులుగా తలెత్తుకునేలా చెయ్యాలి అంటే శ్రీ శ్రీ కళాశాలలో మాత్రమే సాధ్యం ఆలోచన చేసి తమ చిన్నారులను చేర్పించాలని పూర్వ విద్యార్థి విద్యార్థులు తెలిపారు.

## విస్సన్నపేట బాలికల జూనియర్ కళాశాలకు డివిజన్ మొదటి స్థానం

**ఎస్.డి ఆఫ్రిన్ 428 మార్కులతో విజయ కేతనం**



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలోని స్థానిక ప్రాంతానికి చెందిన ఎస్ డి ఆఫ్రీన్ బైపిసి గ్రూపు మొదటి సంవత్సర ఫలితాలలో డివిజన్ లో 428 మార్కులు సాధించి మొదటి స్థానం సాధించి విస్సన్నపేట జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలకు ఘన కీర్తిని తెచ్చిపెట్టిన చిన్నారికి పలువురు ప్రముఖులు ప్రశంసలతో శుభాకాంక్షలు తెలిచేస్తూ చిరు సన్మానం మరియు ప్రోత్సాహక బహుమతులు అందించటం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వివిఎన్.ప్రసాద్, ఆర్.నరసింహారావు, ఆర్.పల్లవి,యం.రవీంద్రనా ధ్,కె రాజా రమేష్,సిహెచ్ రమేష్, ఎన్.రెడ్డయ్య,జి బేబీరాణి ల సమక్షంలో చదువులో రాణిస్తూ విద్యా యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నిరుపేద కుటుంబం తండ్రి లారీ డ్రైవర్ కాగా తల్లి గృహిణి ఇలాంటి పేద కుటుంబం నుండి ఉత్తమ ఫలితాన్ని సాధించి పేదరికం చదువుకు అడ్డు కాదని నిరూపించిన ఆఫ్రిన్ ను దీవిస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి డాబా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపార వేత్త లలితా సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్స్ అయిన లలితా రామకృష్ణ తమ వంతు తొడపాటులో భాగంగా ప్రోత్సాహక బహుమతిగా ఎలక్ట్రిక్ గ్రైండర్ బహుకరించటం జరిగింది ఈ సందర్భంగా మందపాటి రామకృష్ణ(లలితా)మాట్లాడుతూ విద్యా ద్వారా మంచి భవిషత్తు సాధించి తల్లి దండ్రులకు మంచి ఖ్యాతి అందిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అలాగే విద్య చెప్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు అందించి చదివిన కళాశాల యొక్క అవశ్యకతను చాటే దిశగా ద్వితీయ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని చల్లని దీవెనలతో మును ముందు కూడా మా సహకారం ఉంటుందని బరోసా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల రాధాకృష్ణ,సామినేని రామారావు,పలగాని మాధవరావు,పర్వతం రామకృష్ణ,సునీల్,నున్నలూరు లక్ష్మణ ప్రసాద్ కేజీ,చొప్పరపు రాము,ఆకుల సత్యనారాయణ,షేక్ సుభాని,రెడ్డయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్ పలగాని పుల్లారావు,వైస్ ప్రసిడెంట్‌మేకల రత్నకుమారి,సుధాకర్ మొదలగు వారు అలాగే కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిన్నారి ఎస్ డి.ఆఫ్రిన్ కు శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నరసరావుపేటలో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ కమిటి ఆధ్వర్యంలో తనిఖీలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణ పల్నాడు రోడ్డులోని హొటళ్ళలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. టి స్టాల్ లో వినియోగిస్థున్న లూజ్ పాలు మరియు టి పొడి సాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపారు. ఫ్రిడ్జ్ లో వున్న పెరుగు, మజ్జిగా ప్యాకెట్లు, కూల్ డ్రింక్స్ మరియు బాధంపాల ముగింపు తేదీలను తనిఖీ చేసారు. అలాగే హొటళ్ళలో పరిసరాల శుభ్రత పాటించాలని, ఫ్రిడ్జ్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని, డస్ట్ బిన్ ఏర్పాటు చేసి వాడిన టీ కప్పులను అందులో వేసేలా చూడాలని, టీ తయారు చేసే పాత్రలను ప్రతి రోజు శుభం చేయాలని హొటల్ యజమానులకు తెలియజేసారు. అలాగే వినియోగించే వస్తువుల ముగింపు గడువు ప్రతి రోజు పరిశీలించి గడువు ముగిసిన వస్తువులను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ మీడియతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో తనికీలు నిర్వహించి నిబంధనలు పాటించని హొటళ్ళు మరియు షాపులపై కేసులు రాయటం జరిగిందని, అందులో భాగంగా నరసరావుపేట పట్టణంలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని అన్ని హొటల్స్ మరియు రెస్టారెంటులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో వీరితో పాటు ఎ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర క్రియాశీల కార్యదర్శి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# అమరావతిలో విమానాశ్రయం.. ఓ పెద్ద కాంట్రవర్సీ



**అమరావతి:**రాజధాని అమరావతిలో అంత ర్జాతీయ విమానా(శయం నిర్మించేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. అయితే.. ఇప్పుడు ఈ వ్యవహారం వివాదంగా మారింది. చాలా చోట్ల రైతులు నిరసన వ్యక్తం చేస్తుంటే.. మరోవైపు విపక్ష వైసీపీ దుమ్మెత్తి పోస్తోంది. మరి ఏం జరిగింది? ఎందుకు ఇలా? అనే అంశాలు చర్చకు వస్తున్నాయి. అమరావతి మహా రాజధానిని 33వేల ఎకరాల్లో నిర్మిస్తున్నారు. దీనికి భూ సమీకరణ చేశారు.అయితే.. ఇక్కడ పెట్టుబడులు వచ్చేందుకు.. రాష్ట్ర చరిత్ర జగద్విఖ్యాతి అయ్యేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉంది. దీనిలో ప్రధానంగా ప్రపంచ స్థాయి సంస్థలు వచ్చేందుకు, పెట్టుబడులు పెట్టాలనుకు నే వారు వచ్చేందుకు కూడా.. రాజధానిని మరింత హైలెవిల్‌కు తీసుకువెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలోనే నేరుగా అంతర్జాతీయ విమానా(శయాన్ని నిర్మిస్తే బెటర్ అని చంద్రబాబు భావించారు. దీనివల్ల రాజధానికి రవాణా యాక్సిస్ పెరుగుతుంది.అయితే.. దీనికి భూమి సేకరించాలని ముందు భావించారు.తద్వారా.. రైతులకు కొంత పరిహారం ఇచ్చి.. భూమిని తీసుకుంటారు. కానీ, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు.. కొందరికి రైతులు మొర పెట్టుకున్నారు. తమ భూములు సేకరించడం కాకుండా.. సమీకరించాలని(పూలింగ్) తద్వారా రాజధాని రైతులకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయో.. తమకు కూడా కలుగుతాయని వారు కోరారు. దీనికోసమే రైతులు కూడా ఉద్యమాలు చేపట్టారు.

తమ భూములు సేకరించడం కాదని, సమీకరించాలని రైతులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే నిరసన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. ఇదే చేయాలంటే.. మరిన్ని ఎకరాలు ఎక్కువగా సేకరించాల్సి ఉంటుంద ని ప్రభుత్వం చెబుతోంది. అంటే.. 30 నుంచి 40 వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. దీనిలో విమానా(శయం కోసం 5 వేల ఎకరాలను వినియోగించి... రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లు, మౌలిక సదుపాయాల కోసం.. మిగిలిన భూమిని వినియోగిస్తారు. అయితే.. ఈ విషయాన్ని కన్వే చేయడంలోనూ.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూడా.. మళ్లీ భూమి సమీకరణ వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది.

# అమరావతిపై అపోహలు.. ప్రభుత్వం ఏం చెప్పిందంటే



**అమరావతి:**నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై గత వారం రోజులుగా అపోహలు హల్చల్ చేస్తున్నారు. ప్రధానంగా 33 వేల ఎకరాలను రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చిన రైతులు.. నిరసనలు, ధర్నాలు చేస్తున్నా రు. తమకు ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పనులు చేయడం లేదని.. తమకు ఇస్తామన్న ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం లేదని.. అదే విధంగా ఏడాది కాలంగా బకాయి ఉన్న కౌలు ను కూడా చెల్లించడం లేదని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలోనే రాజధానిలోని పలు ప్రాంతాల్లో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికి విపక్ష వైసీపీ నాయకులు కూడా తోడు కావడంతో సహజంగానే ఈ నిరసనలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో మరో 30 వేల ఎకరాలను కూడా.. ప్రభుత్వం సమీకరించేందుకు సిద్ధమైంది. ఇది మరో వివాదంగా మారింది. ముందు తమకు న్యాయం చేయకుండా.. కొత్త గా భూములు ఎలా తీసుకుంటారంటూ.. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతులు ఉద్యమిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి నారాయణ స్పందించారు. ప్రభుత్వం రైతులకు గతంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని చెప్పారు. రైతులను కొందరు రెచ్చగొడుతున్నారని.. ఒకప్పుడు రాజధానిని కాదన్నవారు చెప్పిన వారి మాటలు వింటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇది సరికాదని.. రైతులు సంయమనం పాటించాలని విన్నవించారు. రైతుల భూముల ధర పెరగాలంటే.. పెద్ద పెద్ద ఇండస్ట్రీలు రావాల్సి ఉందన్న ఆయన ఈ క్రమంలోనే అంతర్జాతీయ విమానా(శయం కట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు.అంతర్జాతీయ విమానా(శయం ఏర్పడితే..

ప్రపంచ దేశాలతో అమరావతి కనెక్టివిటీ పెరుగుతుందని.. తద్వారా.. ఇక్కడ భూములకు మరింత ధరలు పెరిగి.. రైతులకు మేలు జరుగ ఎతుందని మంత్రి తెలిపారు. రైతులు ఓపిక పట్టాలని.. భూములు ఇచ్చిన రైతులను ఆదుక ఎంటామని.. ప్రభుత్వం ఈ విషయంలో కృత నిశ్చయంతో ఉందని వివరించారు. ఆందోళనలు, ధర్నాలతో విపక్ష వైసీపీ మాయలో పడకూడదని ఆయన కోరారు. మరి రైతులు ఏం చేస్తారో చూడాలి.?

# ఒకే ఒక స్కావెంజర్ తో గొడ్డు చాకిరి చేయించుకుంటున్న గిరిజన గురుకుల అధికారులు

**టి.ఆర్.జె.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ ఖండిస్తూ, అదనంగా మరో నలుగురిని నియమించాలని డిమాండ్...**



**మిర్యాలగూడ 16 ఏప్రిల్,( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల బాలికల విద్యాసంస్థలో గత అనేక సంవత్సరాలు నుండి ఒకే ఒక స్కావెంజర్ పనిచేయడం జరుగుతుందని తెలియజేస్తూ, విద్యార్థినులకు సరిపోను వసతి లేక తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది. సుమారుగా 140 బాత్రూంల తోపాటుగా లెట్రిన్సులకు గాను ఒకే ఒక స్కావెంజర్ ఉండడం వలన అపరిశుభ్రంగా మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు ఉంటున్నాయని దానివల్ల విద్యార్థులకు అనేక అసౌకర్యాలు కలుగుతూ అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలియచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 800 మంది బాలికలకు ప్రత్యేక అవసరాల కోసం 140 బాత్రూం లెట్రిన్లను నిర్మించిన సర్కార్ దానికి సరిపోను సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికైనా గిరిజన గురుకుల విద్యాసంస్థల ఉన్నతాధికారులు బాలికలకు కలిగే అసౌకర్యాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే కనీసం నలుగురు స్కావెంజర్లను నియమించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు.ఈ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులతో పాటుగా గిరిజనుల నాయకులను ఏకం చేసి గిరిజన గురుకులాల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బలమైన గిరిజన ఉద్యమాలు భవిష్యత్తులో నిర్వహిస్తామని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్రంగా హెచ్చరించారు.

# నిండు గర్భిణిని హత్య చేసిన భర్త దురాగతాలెన్నో

**విశాఖపట్నం:**నిండు చూలాలు. పగోడు సైతం అయ్యో పాపం అనేస్తారు. అలాంటిది ప్రాణానికి ప్రాణంగా ప్రేమించినట్లుగా నటించి.. ఆమెను శారీరకంగా వాడుకోవటం కోసం పెళ్లి అనే నాటకానికి తెర తీసి.. చివరకు ఆమెను వదిలించుకోవటం కోసం వేసిన ఎత్తులు..చేసిన దుర్మార్గాల గురించి తెలుసుకున్న పోలీసులు సైతం అవాక్కు అవుతున్నారు. మరీ.. ఇంత కసాయితనమా అంటూ షాక్ తింటున్న దుస్థితి. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన నిండు గర్భిణి అనూష హత్యకు సంబంధించి విస్మయానికి గురి చేసే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.ప్రేమ పేరుతో వెంటపడినప్పటి నుంచి ఇతడెంత కుట్ర పూరితంగా ప్లాన్ చేశాడన్నది తెలిస్తే.. వీడిని ఏం చేసినా పాపం ఉండదన్న ఆగ్రహం కలుగుతుంది. విశాఖపట్నంలోని బీచ్ రోడ్డులోని ఉన్న కాలేజీలో హెూటల్ మేనేజ్ మెంట్ కోర్సు చేస్తున్నప్పుడు ప్రేమ పేరుతో అనూష వెంట పడ్డాడు జ్ఞానేశ్వర్. అతడి మాయమాటలకు నమ్మి ప్రేమలో పడింది. అయితే.. పెళ్లికి ముందే శారీరకంగా ఒకటవుదామని పలుమార్లు ప్రయత్నించినా ఆమె ససేమిరా అనేది. పెళ్లి తర్వాతే ఏమైనా అని తేల్చటంతో.. ఎవరికి చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అనంతరం మధురవాడలో కాపురం పెట్టి.. తాను



బెంగళూరులో ఉన్నట్లుగా తల్లిదండ్రుల్ని నమ్మించాడు. పెళ్లైన తర్వాత నుంచి ఆమెను ఏదోలా వదిలించుకోవాలని ప్రయత్నించాడు. అవకాశం చిక్కినప్పుడల్లా ప్రయత్నాలు చేసి.. విడాకులు తీసుకుందామని ఒత్తిడికి గురి చేసేవాడు. పెళ్లై రెండేళ్లు అయినప్పటికి ఇంట్లో రెండు మంచాలు.. వంట సామాగ్రి తప్పించి మరెలాంటి సౌకర్యాలు లేకుండా వ్యవహరించేవాడు.ఆమెతో కలిసి ఫోటోలు దిగితే ఫ్రెండ్ ద్వారా బయటకు వెళతాయన్న ఉద్దేశంతో జాగ్రత్తలు తీసుకునేవాడు.

గర్భిణిగా ఉన్నప్పుడు ఒకసారి ఫలూదా తాగాలని అడిగితే.. తీసుకొచ్చి అందులో నిద్రమాత్రలు కలిపి తాగించాడు. అయితే.. ఒకమాత్ర గ్లాసులో కరగకుండా ఉన్న మాత్రను గుర్తించిన అనూష అదేమిటని అడిగితే..తనకేమీ తెలీదని బుకాయించిన వైనం వెలుగు చూసింది. ఆదివారం అర్ధరాత్రి భార్యను హత్య చేసిన తర్వాత తనను తాను అమాయకుడిగా నటిస్తూ.. పెద్ద నాటకమే చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. తన భార్యను ఎంత కదిపినా కదలటం లేదని స్థానికుల ముందు కంగారు నటించి.. చుట్టుపక్కల వారి సాయంతో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె చనిపోయినట్లుగా డాక్టర్లు చెప్పిన సమయంలో ఆమె మెడపై ఉన్న మచ్చను అనూష స్నేహితురాలి తల్లి గుర్తించింది. దీనికి తోడు అనూష శరీరం నల్లగా ఉబ్బిపోవటంతో అనుమానం వ్యక్తం చేసింది. దీంతో.. కేజీహెచ్ కు తరలించి..పోలీసులకు సమాచారం అందించారు. హత్యకు గురైన నిండు గర్భిణి అనూషకు పోస్టుమార్టం జరిపిన వైద్యులు.. ఆమె గర్భం నుంచి చనిపోయిన ఆడశిశువును బయటకు తీశారు. ఈ ఘటన అందరిని తీవ్రంగా కలిచివేసింది. జ్ఞానేశ్వర్ కసాయితనం ఇప్పుడు అందరిని విభ్రాంతికి గురి చేస్తోంది.

# భాషకు మతాన్ని అంటగట్టలేం.. అది సార్వజనీనం సుప్రీంకోర్టు



**ఢిల్లీ :**దేశంలో భాషలకు సంబంధించిన రాజకీయాలు పెరిగి పోయిన నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. భాషకు మతంతో సంబంధంలేదని.. ఎక్కడి వారు ఏ భాషైనా మాట్లాడవచ్చు.. పాటించవచ్చునని తేల్చి చెప్పింది. అంతేకాదు.. భాషకు ఒక మతాన్ని అంటగట్టి.. దానిని తప్పని చెప్పలేమని స్పష్టం చేసింది ఈ మేరకు.. సుప్రీంకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతోపాటు.. సదరు పిటిషన్ కూడా.. కొట్టి వేసింది.ఏం జరిగింది?మహారాష్ట్రలో మరాఠీ తప్ప మరో భాష అంటే.. అక్కడి వారికి మంట. ఒకసారి శాసన సభలో బీజేపీ ఎమ్మెల్యే ఒకరు.. హిందీలో మాట్లాడారని.. అక్కడే శివసేన సభ్యులు చితక్కొట్టేశారు. ఇది అప్పట్లో పెను వివాదంగా మారింది. సో.. దీనిని బట్టి.. మహారాష్ట్రలో భాషా ప్రేమికుల గురించిప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలపై కొందరు మరాఠాతోపాటు.. ఉర్దూ భాషలోనూ పేర్లు, హెూదాలు రాశారు. ఇక, సదరు మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగే పనులన్నీ మరాఠీలో కాకుండా.. ఉర్దూలోనూ పేర్కొన్నారు.దీనిని సవాల్ చేస్తూ.. కౌన్సిల్ పెద్దలు కోర్టును ఆశ్రయించారు. ఉర్దూ భాషలో పేర్కొన్న నేమ్ ప్లేట్లను, సాగిస్తున్న వ్యవహారాలను కొట్టివేయాలని.. కేవలం మరాఠా భాషలోనే నిర్వహించేలా ఆదేశించాలని కోరారు. అయితే.. ఈ విషయంపై సుప్రీంకోర్టు తీవ్రంగా రియాక్ట్ అయింది. భాష అనేది సమాజానికి, ప్రాంతానికి, ప్రజలకు చెందింది. ఒక మతానికి సంబంధించినది కాదు. భాష అనేది ఒక సంస్కృతి. సమాజం, ప్రజల నాగరికత పురోగతిని కొలవడానికి ఒక కొలమానం అని వ్యాఖ్యానించడంతోపాటు.. ఉర్దూ పై నిషేధం విధించలేమని తేల్చి చెప్పింది.సరిగ్గా కేంద్రానికి!తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్రానికి కూడా కలిసి వచ్చే అవకాశం ఉందని న్యాయనిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ వ్యవహారంలో ప్రభుత్వాలే వ్యతిరేకిస్తున్న దరిమిలా.. సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు ప్రకారం.. కేంద్రం మరింత దూకుడు పెంచే అవకాశం ఉంటుందని అంటున్నారు. హిందీని పరాయి భాషగా చూడాల్సిన అవసరం లేదన్న వాదనను కేంద్రం వినిపించేందుకు చాన్స్ వచ్చిందని చెబుతున్నారు.

# మద్యం స్కాంలో సాయిరెడ్డి ట్విస్టు.. అంత తొందర ఎందుకో

**అమరావతి:**ఏపీ మద్యం స్కాంపై సిట్ విచారణ ఊపందుకుంది. ఇప్పటికే ఈ కేసులో కీలక నిందితుడిగా అనుమానిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం వేటాడుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు.. ఈ నెల 18న వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విచారణకు నోటీసులు జారీ చేశారు. అయితే తనకు ఆ రోజు వేరే పనులు ఉన్నాయని సమాధానమిచ్చిన విజయసాయిరెడ్డి.. సిట్ అధికారులే ఆశ్చర్యపోయేలా ఓ రోజు ముందుగానే విచారణకు వస్తే మీకేమైనా అభ్యంతరమా? అంటూ లేక రాయడం చర్చనీయాంశమవుతోంది.పోలీసు కేసులు, విచారణ అంటే ఎవరైనా వెనకడుగు వేస్తారు.. తప్పించుకోడానికి సహజంగా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం తన రూటే సెపరేటు అంటున్నారు. 18న విచారణకు రమ్మంటూ సిట్ పోలీసులు నోటీసులిస్తే.. అంతవరకు నేను వెయిట్ చేయలేను ఒక రోజు ముందే వచ్చేస్తానంటూ లేఖ రాయడం సంచలనంగా మారింది. 18న తనకు ప్రైవేటు పనులు ఉన్నాయని, ముందస్తుగా నిర్ణయించుకోవడం వల్ల ఆ పనులను వాయిదా వేయలేనని విజయసాయిరెడ్డి పోలీసులకు చెప్పారని అంటున్నారు. సాధారణంగా ఇలా ఎవరైనా పోలీసు విచారణకు వెళ్లాల్సివస్తే, పోలీసులు సూచించిన తేదీ తర్వాత కనీసం వారమైనా గడువు



తీసుకుంటారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. కానీ, విజయసాయిరెడ్డి తనకు అలాంటి గడువు కోరకుండా, పోలీసులు చెప్పిన సమయానికి ముందుగానే వచ్చేస్తాననడంతో ఆయన బాగా ప్రిపేర్ అయి రెడీగా ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే మద్యం స్కాంపై లోగుట్టును రద్దు చేశారు విజయసాయిరెడ్డి. మార్చి నెల 12న కాకినాడ సీపోర్టు, సెజ్ భూముల విషయంలో విచారణ ఎదుర్కొన్న విజయసాయిరెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ మద్యం స్కాం సూత్రధారి, పాత్రధారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాత్రమేనంటూ తేల్చిచెప్పారు. అంతేకాకుండా ఆ సమయంలోనే తనను మద్యం స్కాంపై ప్రశ్నించలేదని, ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు చెప్పేస్తానని వెల్లడించారు. ఇక ఆ సమయం రావడంతో విజయసాయిరెడ్డి సిట్ విచారణలో ఏం చెబుతారనేది నిందితులకు టెన్షన్ పుట్టిస్తోంది. ఈ పరిణామాలు వైసీపీ హైకమాండ్ కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు.లిక్కర్ స్కాంలో తన పాత్ర ఏమీ లేదని చెబుతున్న విజయసాయిరెడ్డి తనకు తెలిసిన గుట్టు మొత్తం విప్పేస్తానని చెప్పడంతో గురువారం ఏ సంచలనం నమోదు అవుతుందనేది ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం లిక్కర్ స్కాంలో రూ.3 వేల కోట్లు అవినీతి జరిగిందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇంతవరకు ఫలానా వ్యక్తులు అనుమానితులు అంటూ కొందరికి నోటీసులిచ్చి విచారణ చేస్తోంది. కానీ, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. నిందితుల జాబితాలో చేర్చలేదు. ఇక ఇదే స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత కసిరెడ్డి పరారీలో ఉండగా, ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు రక్షణతో బయట హ్యాపీగా ఉన్నారు. అయితే విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఈ పరిస్థితిలో మార్పు వస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఆయన ఇచ్చే సమాచారంతో ఎవరెవరికి పోలీసు కాల్స్ వస్తాయోనని టెన్షన్ ఎక్కువవుతోంది. ఏదైనా మరో అంటున్నారు.

# లాస్ట్ బాల్ అంటూ వైసీపీ విప్ అస్త్రం

**విశాఖ:**విశాఖ మేయర్ సీటుని ఏదో అద్భుతం జరిగితే తప్ప వైసీపీ నిలబెట్టుకోలేదు అన్నది లెక్కలతో సహా తేలిపోయింది. అంతా అయిపోయాక వైసీపీ నాయకులు మీడియా ముందుకు వచ్చి కూటమి ఫిరాయింపులకు పాల్పడుతోంది అని అంటున్నారు. 1995 నాటి వైస్రాయ్ హెూటల్ ఉదంతం మాదిరిగా మళ్లీ చేస్తున్నారు అని ఆరోపిస్తున్నారు.విశాఖ వైసీపీ ప్రెసిడెంట్ గుడివాడ అమర్నాథ్ అయితే కూటమి మేయర్ పదవి కోస్దం నీతి బాహ్యమైన చర్యలకు దిగుతోంది అని విమర్శించారు. బలం లేకపోయినా కూటమి వైసీపీ మేయర్ ని బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళను దించేయాలని చూడడం దారుణం అని నిప్పులు చెరిగారు.జనరల్ సీటుని వైసీపీ అధినేత జగన్ ఒక బీసీ మహిళకు ఇస్తే ఓర్వలేని కూటమి నేతలు ఆమెని ఓడించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పదకొండు నెలల అధికారం కోసం ఇంతలా తెగిస్తున్నారు అని ఆయన ఫైర్ అయ్యారు.పూర్తిగా అడ్డదోవలో విశాఖ మేయర్ పీఠం దక్కించుకునేందుకు టీడీపీ కుట్ర



పన్నిందని కూడా అన్నారు. వైసీపీ నుంచి ఫ్యాన్ గుర్తుపై గెలిచిన 58 మంది సభ్యులకు విప్ కూడా జారీ చేస్తున్నామని గుడివాడ ప్రకటించారు. ఈనెల 19న నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాన కార్యక్రమానికి కూడా వెళ్లకూడదని పార్టీ నిర్ణయించిందని చెప్పారు.ఇక పార్టీ విప్ ధిక్కరించి హాజరైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పార్టీ అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా ప్రతిపక్ష పార్టీ మీద దాడులు చేసి బెదిరించి పదవులు చేజిక్కించుకోవాలని చూస్తున్న అధికార పార్టీ ఆగడాలను కూడా విశాఖ ప్రజలంతా గమనిస్తున్నారుని అన్నారు. వైసీపీకి చెందిన కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నామని ఆయన ప్రకటించారు.అయితే వైసీపీ విప్ జారీ చేసినా ఎంత మంది దానిని గౌరవించి అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయకుండా ఉంటారు అన్న చర్చ సాగుతోంది. కేవలం పదకొండు నెలలు మాత్రమే సమయం ఉంది. ఇక విప్ ని ధిక్కరించారని అధికారులకే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. వారు వెంటనే చర్యలు తీసుకుంటారా అన్నది కూడా మరో చర్చ.ఈ లోగా పదవీకాలం పూర్తి అవుతుంది. మరి విప్ అన్న వైసీపీ అస్త్రం ఏ మేరకు పనిచేస్తుంది అన్నది చర్చగా ఉంది. మొత్తం మీద చూస్తే వైసీపీ విశాఖ మేయర్ విషయంలో పూర్తిగా చేతులు ఎత్తేసింది అని అంటున్నారు. బెంగళూరు క్యాంపులు విదేశాలలో క్యాంపులు పెట్టినా తమ అంటున్నారు.

# అమెరికా టారిఫ్ లకు చైనా విరుగుడు..

## లగ్జరీ బ్రాండ్స్ ను చీప్ గా అమ్మేస్తోన్న చైనా

**అమెరికా:**అమెరికా - చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు ఊహించని మలుపు తిరిగాయి. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను తప్పించుకోవడానికి చైనా ఒక తెలివైన ప్రణాళికను అమలు చేస్తోంది. తన తయారీదారుల నుండి నేరుగా వినియోగదారులకు విలాసవంతమైన వస్తువులను భారీ తగ్గింపు ధరలకు విక్రయించడానికి ప్రోత్సహిస్తోంది. ఈ చర్య అధిక-స్థాయి రిటైల్ మార్కెట్‌లోని ధరలకు గట్టి పోటీనిస్తూ, వినియోగదారులకు - తయారీదారులకు ఇద్దరికీ లాభం చేకూరుస్తోంది. తద్వారా అమెరికా విధించిన సుంకాలను నేరుగా సవాలు చేస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పు అమెరికా యొక్క టారిఫ్‌లకు ఒక ప్రత్యక్ష ప్రతిస్పందనగా కనిపిస్తోంది. పెరిగిన ఖర్చులను భరించడానికి బదులుగా, చైనా సరఫరాదారులు సాంప్రదాయ పంపిణీ మార్గాలను పూర్తిగా దాటవేసి, తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్నారు. తరచుగా అధిక ధరలను కలిగి ఉండే ప్రఖ్యాత బ్రాండ్‌ల యొక్క లోగోలు లేకుండానే ఈ విక్రయాలు జరుగుతున్నాయి. టిక్‌టాక్ - ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికలు ఈ తయారీదారులు విలాసవంతమైన వస్తువుల యొక్క నిజమైన ధరను బహిర్గతం చేసే కేంద్రాలుగా మారాయి. బిర్కిన్ బ్యాగులు, లూయిస్ విట్టన్ హ్యాండ్‌బ్యాగులు.. లులులెమోన్ అథ్లెటిక్ దుస్తుల వంటి వస్తువుల తయారీ విధానాన్ని చూపే వీడియోలు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ వీడియోలు తయారీ ఖర్చులు , రిటైల్ ధరల మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. ఒక ఉదాహరణగా 34,000లకు





విక్రయించబడే బిర్కిన్ బ్యాగ్ యొక్క అసలు ఉత్పత్తి వ్యయం కేవలం %వి%1,400 మాత్రమే అని నివేదించబడింది. దీనిని చూసిన వినియోగదారులు, తాము చెల్లిస్తున్న అధిక ధర ఎక్కువగా మెటీరియల్స్ లేదా నైపుణ్యం కోసం కాకుండా కేవలం బ్రాండింగ్, మార్కెటింగ్ కోసమే అని త్వరగా గ్రహిస్తున్నారు. దిగుమతి సుంకాలు.. షిప్పింగ్ ఖర్చులు పరిగణనలోకి తీసుకున్నా కూడా, ఈ చైనా తయారీదారుల నుండి నేరుగా కొనుగోలు చేయడం తరచుగా అమెరికాలోని అధీకృత రిటైలర్ల నుండి కొనుగోలు చేయడం కంటే చాలా చౌకగా ఉంటుంది. అంతేకాకుండా కొంతమంది సరఫరాదారులు ఉచిత గ్లోబల్ షిప్పింగ్ ,దిగుమతి సుంకాల భారాన్ని కూడా తామే భరిస్తూ వినియోగదారులకు మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను అందిస్తున్నారు. ఈ డైరెక్ట్-టు-కన్స్యూమర్ వ్యూహం అనేక ముఖ్యమైన సూచనలను కలిగి ఉంది. మొదటిది, ఇది ప్రపంచంలోని లగ్జరీ బ్రాండ్‌లు పొందుతున్న అపారమైన లాభాల మార్జిన్‌లను బహిర్గతం చేస్తుంది. ఇది కాలక్రమేణా వాటి ప్రత్యేకత , బ్రాండ్ విలువను తగ్గించే అవకాశం ఉంది. రెండవది, ఇది వినియోగదారులకు మరింత సమాచారం.. ఎంపికలను అందిస్తుంది, తద్వారా వారు తమ కొనుగోలు అలవాట్లను పునఃపరిశీలించుకునేలా చేస్తుంది. ఒకే విధమైన నాణ్యమైన ఉత్పత్తి చాలా తక్కువ ధరకు అందుబాటులో ఉన్నప్పుడు, కేవలం లోగో కోసం అధిక ధరలు చెల్లించడం ఎందుకు అనే ప్రశ్న వినియోగదారుల మదిలో మెదులుతుంది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం యొక్క దీర్ఘకాలిక స్థిరత్వం కూడా ప్రశ్నార్థకం అవుతోంది. సుంకాలను తప్పించుకుని నేరుగా వినియోగదారులను చేరుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనడం ద్వారా, చైనా వాణిజ్య అవరోధాలను ఎదుర్కొనే దాని యొక్క స్థితిస్థాపకతను , అనుకూలతను చాటుతోంది. ఈ చర్య అమెరికా విధించిన సుంకాలను బలహీనపరచవచ్చు, ఎందుకంటే సుంకాలు అమెరికన్ పరిశ్రమలను రక్షించడం.. వాణిజ్య లోటును తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. లగ్జరీ వస్తువుల కోసం చైనా నుండి నేరుగా కొనుగోలు చేసే ధోరణి పెరుగుతుంది... అమెరికన్ స్టోర్లలో సుంకాలు ధరలను పెంచుతున్నందున, గణనీయంగా తక్కువ ధరలకు లభించే అధిక-నాణ్యత గల, లోగో లేని ప్రత్యామ్నాయాలు వినియో ˇదారులను ఆకర్షిస్తాయి. ఇది లగ్జరీ బ్రాండ్‌లకు ఒక పెద్ద సవా లును విసురుతోంది. బ్రాండింగ్‌కు వినియోగదారులు నిజంగా ఎంత విలువ ఇస్తారు..అసలు ఉత్పత్తి యొక్క విలువ ఏమిటనే ప్రాథమిక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల యొక్క ఈ ఊహించని పరిణామం అవకాశం ఉంది.

# ఇటలీలో భయం గుప్పిట్లో ప్రజలు.. మూడు రోజులు

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**ఇటలీ:**ఇటలీలో జార్జియా మెలోని ప్రభుత్వం ఇప్పుడు ఒక కొత్త సవాలును ఎదుర్కొంటోంది. అది ప్రకృతి వైపరీత్యం. దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాలలో వాతావరణం దారుణంగా మారనుంది. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు, తుఫానుల గురించి వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది ప్రజల సాధారణ జీవితాన్ని అస్తవ్యస్తం చేసే అవకాశం ఉంది. వాతావరణ నిపుణుల ప్రకారం, ఈ పరిస్థితి 3 రోజుల వరకు కొనసాగవచ్చు. అనేక ప్రాంతాలలో బలమైన గాలులు, మెరుపులు, వరదలు వంటి పరిస్థితులు ఏర్పడవచ్చు. ఇటలీలోని ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త లోరెంజో టెడిచి మాట్లాడుతూ.. ఉత్తర - మధ్య ఇటలీలోని ట్రివెనెటో, టస్కానీ, ఉంబ్రియా, లాజియో వంటి ప్రాంతాలలో చెడు వాతావరణం ప్రారంభమవుతుందని చెప్పారు. మంగళవారం రాత్రి నుండి ఈ ప్రాంతాలలో భారీ వర్షాలు, ఉరుములతో కూడిన తుఫానులు వచ్చే అవకాశం ఉంది. దీనితో పాటు, మిగిలిన సెంట్రల్-నార్త్ ప్రాంతాలలో కూడా వర్షాలు కురుస్తాయి.

తీవ్రమైన పరిణామాలుబుధవారం వాతావరణం మరింత దిగజారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ రోజు దేశంలోని వాయువ్య ప్రాంతాలలో పరిస్థితులు మరింత తీవ్రమవుతాయి. అక్కడ బలమైన గాలులతో పాటు భారీ వర్షాలు మరియు మెరుపులు పడే అవకాశం ఉంది. సంభావ్య ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, పరిపాలన అనేక ప్రాంతాలలో పాఠశాలలను మూసివేయాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. తుఫానులో చిక్కుకున్న ఇటలీగురువారం తుఫాను అత్యంత ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఉత్తర నుండి దక్షిణ ఇటలీ వరకు బలమైన గాలులు, భారీ వర్షాలు కురుస్తాయి. గురువారం దేశంలోని పెద్ద భాగాలలో గాలే-ఫోర్స్ గాలులు (భారీ గాలులు) వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది విమాన సేవలు, రైళ్లు, రోడ్డు రవాణాను ప్రభావితం చేస్తుంది. 3 రోజుల తర్వాత అంతా సద్దుమణుగుతుందిఅయితే శు క్రవారం నుండి వాతావరణం కొంత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. వర్షాలు క్రమంగా తగ్గుతాయి. ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుంది. కానీ, సోమవారం మధ్య మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ముఖ్యంగా వాయువ్య ప్రాంతాలలో వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. కాబట్టి ప్రభుత్వం, పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెలోని ప్రభుత్వానికి ఈ సంక్షోభం ఒక పెద్ద పరీక్షగా మారవచ్చు,

# భారతీయ రైల్వే సంచలనం..

## ఇకపై రైళ్లలోనూ ఏటీఎంలు

**హైదరాబాద్ :**ప్రతిరోజూ కోట్లాది మంది ప్రజలు భారతీయ రైల్వే ద్వారా ప్రయాణిస్తుంటారు. దొంగతనం భయంతో చాలా మంది ప్రయాణంలో నగదు తీసుకెళ్లడానికి వెనుకాడుతుంటారు. కానీ కొన్నిసార్లు యూపీఐ పనిచేయని ప్రదేశాలలో నగదు అవసరం అవుతుంది. అలాంటి వారికి భారతీయ రైల్వే ఒక గొప్ప శుభవార్తను అందించింది. ఇకపై మీరు ప్రయాణిస్తున్న రైలులోనే ఏటీఎం నుండి డబ్బులు తీసుకోవచ్చు!భారతీయ రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఒక వినూత్నమైన సదుపాయాన్ని ప్రారంభించింది. ఇకపై నడుస్తున్న రైలులోనే ఏటీఎం నుండి డబ్బులు తీసుకోవచ్చు. దీని కోసం విజయవంతమైన ట్రయల్ కూడా నిర్వహించారు. భారతదేశంలో ఒక నడుస్తున్న రైలులో ఏటీఎం నుండి డబ్బులు తీసుకోవడం లేదా ఒక రైలులో ఏటీఎం ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఈ ప్రత్యేక సదుపాయం నాసిక్‌లోని మన్మాడ్ - ముంబై మధ్య నడిచే పంచవటి ఎక్స్‌ప్రెస్ ఏసీ కోచ్‌లో ప్రారంభించారు.ఏ బ్యాంకు ఏటీఎం ఇది?భుసావల్



డీఆర్ఎం ప్రకారం.. ఈ ప్రత్యేక సదుపాయం ప్రారంభ ఫలితాలు చాలా బాగున్నాయి. ఇకపై ప్రజలు నడుస్తున్న రైలులో కూడా డబ్బులు తీసుకోవచ్చు. నెట్‌వర్క్ సమస్యలు ఉన్న కొన్ని ప్రదేశాలలో డబ్బులు తీసుకోవడంలో కొంచెం ఇబ్బంది ఎదురవుతు న్నందున మెషిన్ పనితీరును నిరంతరం పరిశీలిస్తారు. ఇది బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు చెందిన ఏటీఎం. రైల్వే భుసావల్ డివిజన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మధ్య భాగస్వామ్యం ద్వారా రైలులో ఏటీఎం సదుపాయం ప్రారంభించారు. ఇతర రైళ్లలో కూడా ప్రారంభం కావచ్చుపంచవటి ఎక్స్‌ప్రెస్ రేక్‌ను 12071 ముంబై-హింగోలి జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌తో పంచుకుంటున్నారు. కాబట్టి ఈ రైలు ఇప్పుడు నాసిక్, మన్మాడ్ నుండి హింగోలి వరకు వెళ్లే దూర ప్రాంత ప్రయాణికులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. రెండు రైళ్ల కోసం మూడు రేక్‌లను పంచుకుంటున్నారు.రైల్వే అధికారుల ప్రకారం, ఆన్-బోర్డ్ ఏటీఎం సేవకు ప్రయా ణికుల నుండి మంచి స్పందన లభిస్తే, దీనిని దేశంలోని ఇతర ప్రధాన రైళ్లలో కూడా అమలు చేయవచ్చు. దీని ద్వారా ప్రయాణికులకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. ఇక వారు నగదు తీసుకోవడానికి ఏదైనా స్టేషన్‌లో ఆగవలసిన అవసరం లేదు. వారు ప్రయా ణంలోనే రైలులోని ఏటీఎం నుండి డబ్బులు తీసుకోవచ్చు, ఇది వారి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుంది.

# టాలెంట్ లో భారత్ తోపు అంతే.. కానీ ఇదే అడ్డంకి



**హైదరాబాద్ :**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ దూసుకుపోతోంది. ఏఐ నిపుణుల నియామకంలో ప్రపంచం లోనే అగ్రస్థానంలో నిలిచిందని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ తాజాగా విడుదల చేసిన 'ఏఐ ఇండెక్స్ 2025' నివేదిక స్పష్టం చేసింది. గతేడాది అత్యధికంగా ఏఐ నిపుణులను నియమించుకున్న దేశంగా భారత్ నిలవడం గర్వకారణం. ఈ నియామకాల్లో ఏకంగా 33 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. ఈ నివేదిక ప్రకారం, ఏఐ నియామకాల్లో భారత్ తర్వాత బ్రెజిల్ వంటి దేశాలు ఉన్నాయి. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగంలో భారత్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి. యువతలో నైపుణ్యాభివృద్ధి , సాంకేతిక పరిజ్ఞానంపై పెరుగుతున్న ఆసక్తి ఈ విజయానికి ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు.

భారతదేశంలో ఏఐ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక స్టార్టప్‌లు , టెక్నాలజీ కంపెనీలు ఏఐ ఆధారిత ఉత్పత్తులు.. సేవలను అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు.. విద్యాసంస్థల్లో ఏఐ సంబంధిత కోర్సుల పెరుగుదల కూడా ఈ రంగానికి ఊతమిస్తున్నాయి.అయితే, ఈ నివేదిక కొన్ని ఆందోళనకరమైన విషయాలను కూడా వెల్లడించింది. ఏఐ టాలెంట్‌ను నిలుపుకోవడంలో భారత్ ఇప్పటికీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. శిక్షణ పొందిన నిపుణులు మెరుగైన అవకాశాల కోసం ఇతర దేశాలకు వలస వెళ్లే అవకాశం ఉంది. దీనితో పాటు, ఏఐ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా భారత్ కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది.ప్రైవేట్ పెట్టుబడులు ఏఐ రంగం యొక్క అభివృద్ధికి మరింత కీలకం. పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు సమకూర్చడానికి.. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి పెట్టుబడులు అవసరం. ఈ విషయంలో భారత్ మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. భారతదేశం ఏఐ టాలెంట్ హబ్‌గా ఎదుగుతున్నప్పటికీ, ఈ టాలెంట్‌ను దేశంలోనే నిలుపుకోవడం.. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం. ప్రభుత్వం, విద్యాసంస్థలు , పరిశ్రమ కలిసి పనిచేస్తే, భారత్ ఏఐ రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. ముఖ్యంగా ఏఐ నిపుణుల కోసం మరింత మెరుగైన ఉద్యోగ అవకాశాలు, ఆకర్షణీయమైన వేతనాలు.. అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలను కల్పించడం ద్వారా టాలెంట్ వలసను నివారించవచ్చు. అలాగే, ఏఐ స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు.. నిధులు అందించడం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించవచ్చు.మొత్తానికి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నివేదిక భారత్‌కు ఒకవైపు గర్వకారణమైన విజయాన్ని అందిస్తే, మరోవైపు కొన్ని ముఖ్యమైన సవాళ్లను గుర్తుచేస్తోంది.

# వెంటిలేటర్ పై ఉన్న ఎయిర్ హోస్టెస్ పై లైంగిక దాడి




**గురుగ్రామ్:**గురుగ్రామ్‌లోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న 46 ఏళ్ల ఎయిర్ హోస్టెస్‌పై ఆసుపత్రి సిబ్బంది లైంగికంగా దాడి చేశారని పోలీసులు మంగళవారం వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులను గుర్తించేందుకు ఆసుపత్రిలోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.., బాధితురాలు ఒక హోటల్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆమెను ఏప్రిల్ 5న గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఏప్రిల్ 6న తాను వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో కొంతమంది ఆసుపత్రి సిబ్బంది తనపై లైంగికంగా వేధింపులకు పాల్పడ్డారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆదివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత బాధితురాలు ఈ విషయాన్ని తన భర్తకు తెలియజేసి పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు సోమవారం సదర్ పోలీస్ స్టేషన్‌లో గుర్తు తెలియని ఆసుపత్రి సిబ్బందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఈ విషయంపై గురుగ్రామ్ పోలీసు ప్రతినిధి మాట్లాడుతూ, “బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో మెజిస్ట్రేట్ ముందు నమోదు చేశాం. మా పోలీసు బృందం ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తోంది. త్వరలోనే నిందితులను గుర్తిస్తాం” అని తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని, నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# గుడి బయట మహిళ కాళ్లు ఫోటోలు తీస్తున్న వృద్ధుడికి తగిన బుద్ధి చెప్పిన బాధితురాలు



**రాజస్థాన్ :**రాజస్థాన్‌లోని మౌంట్ అబూలోని ప్రఖ్యాత దిల్‌వారా జైన దేవాలయం వెలుపల ఒక షాకింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒక మహిళ తన తల్లిదండ్రుల కోసం వేచి ఉండగా, ఒక వృద్ధుడు ఆమె కాళ్లను రహస్యంగా ఫోటోలు తీస్తూ పట్టుబడ్డాడు. ఆ వ్యక్తి తనను నిరంతరం చూడటం ఆమెకు అసౌకర్యంగా అనిపించడంతో, ఆమె అతనిని ఎదుర్కొంది. వెంటనే అతని ఫోన్ గ్యాలరీని చూపించాలని డిమాండ్ చేసింది. ఆమె చూసినప్పుడు అందులో ఆమె కాళ్ల అసభ్యకరమైన ఫోటోలు కనిపించాయి. దీంతో ఆగ్రహించిన ఆ మహిళ, ఆ వృద్ధుడిని తీవ్రంగా ప్రశ్నించింది. “మీరు నా ఫోటోలు, నా కాళ్ల ఫోటోలు ఎందుకు తీస్తున్నారు? మీరు చాలాసేపటి నుండి నన్ను అలా చూస్తూ ఉన్నారు... మీకు కొంచెం కూడా సిగ్గు లేదా? ఇది గుడి దగ్గర, పవిత్ర స్థలం. ఇక్కడ కూర్చొని నా ఫోటోలు తీయడానికి మీకు ఎలా అనిపించింది?” అని నిలదీసింది. ఆ వృద్ధుడు ఆమె ఎదుటే ఆ ఫోటోలను డిలీట్ చేశాడు. అయితే, ఆ తర్వాత అతను తాను ఫోటోలు తీయలేదని ఖండించాడు. ఇది ఆమె ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఆ మహిళ ఈ మొత్తం ఘర్షణను తన ఫోన్‌లో రికార్డ్ చేసింది. వీడియోలో ఆమె అతని ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ, “బద్తమీజ్” (మూరు?డు), “ఎలిలిహెూ ల్” (దుర్మార్గుడు) అని తిట్టింది. ఆమె ఆ వృద్ధుడిని దేవాలయం వెలుపల నిలదీస్తున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రజలు ఆ వృద్ధుడి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. మహిళ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు సమాజంలో మహిళల భద్రత, గోప్యత గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పవిత్ర స్థలాల వద్ద కూడా ఇలాంటి అసభ్యకరమైన ప్రవర్తనలు కలిగిస్తోంది.

# ఆదిలాబాద్ జిల్లాలో కలకలం..

## 30 మంది విద్యార్థులపై విషప్రయోగం




**ఆదిలాబాద్ :**ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హృదయాన్ని కలిచివేసే ఘటన చోటుచే సుకుంది. స్కూల్ తాగునీటి ట్యాంకులో దుండగులు పురుగుల మందు కలపడం తీవ్ర కలకలంగా మారింది. అంతే కాకుండా మధ్యాహ్న భోజనం సామాగ్రిపై కూడా విషయం చల్లారు. అయితే సిబ్బంది అప్రమత్తతతో ఈ పెను ప్రమాదం తప్పి 30 చిన్నారుల ప్రాణాలకు ముప్పు తప్పింది. దీంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.ఏం జరిగిందంటే...ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ పాఠశాలకు గత శనివారం, ఆదివారం సెలవుల నేపథ్యంలో.. సిబ్బంది వంట గదికి తాళం వేసి ఇంటికెళ్లారు. సోమవారం ఉదయం వంట చేసే ముందు పాత్రలు కడుగుతుండగా వాటిలోంచి చెడు వాసనతో పాటు నురుగలు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది చుట్టూ గమనించగా, అక్కడ పురుగుల మందు డబ్బా కనబడింది. వెంటనే తాగు నీటి ట్యాంక్‌ను పరిశీలించగా, అందులోనూ అదే విషాన్ని కలిపినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని స్కూల్ టీచర్లకు తెలియజేయగా.. వెంటనే స్పందించిన సిబ్బంది విద్యార్థులను నీటి కుళాయిల వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. మధ్యాహ్న భోజనం వండడం పూర్తిగా నిలిపివేసి ఏ ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సరస్వతీ నది పుష్కరాలు, ఈ సారి ప్రత్యేకత ముహూర్తం, టెంట్ సిటీ

**భూపాలపల్లి :**సరసర్వతీ నది పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పుష్కరాల ముహూర్తం ఖరారు అయింది. తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాల కోసం ప్రత్యేకంగా నిధుల కేటాయింపుతో పాటుగా కీలక నిర్ణయాలు తీసుకుంది. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాల ని సూచన చేసారు. అదే విధంగా భక్తులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంచేందుకు యాప్ తో పాటుగా వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. అదే విధంగా పుష్కరాల కోసం వచ్చే భక్తుల కోసం టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు.పుష్కరాల కోసంతెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వేదికగా సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. వచ్చే నెల మే 15 నుంచి 26వ తేదీ వరకు ఈ పుష్కరాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్‌ను ఆవిష్కరించిన శాఖ మంత్రి కొండా సురేఖ.. పోస్టర్‌ను విడుద చేశారు. పుష్కరాల యాప్‌ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. గత ప్రభుత్వం యాదగిరి గుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందంటూ బీఆర్ఎస్ నేతలపై సురేఖ మండి పడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని



దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నా మన్నారు. దేవాల ల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రూ. వంద కోట్లు దాటిన ఆలయాలను పాలక మండలి కిందకు తీస ుకువసా మని ప్రకటించారు.సరస్వతి పుష్కరాల కోసం రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఇక 17 అడుగుల సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చిన పండితులతో ప్రత్యేక హెూమాలు, హారతి నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పుష్కరాల ఏర్పాట్లను వివరించారు. తెలంగాణలో కాళేశ్వరం త్రివేణి సంగమని గుర్తు చేశారు. గోదావరి, ప్రాణహితతో కలిసి సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని వివరిం రు. 2013లో సరస్వతి పుష్కరాలు జరిగాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సారి కూడా ఈ పుష్కరాలను చాలా గొప్పగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గురువు మిథున రాశి నుంచి వృషభ రాశిలోకి ప్రవేశించినప్పుడు ఈ సరస్వతి పుష్కరాలు వస్తాయన్నారు.ఈ పుష్కరాలకు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. ప్రతీ రోజు లక్ష మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుందని చెపారు. ఈ పుష్కరాల కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ. 35 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ పుష్కరాల కోసం వచ్చేసే భక్తుల కోసం వంద పడకల టెంట్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కాశీ నుంచి వచ్చే పురోహితులతోపాటు స్థానిక పురోహితులు కలిసి ప్రత్యేక హారతి, హెూమాలు నిర్వహి రని వెల్లడించారు. కాళేశ్వరంలో 17 అడుగుల సరస్వతి ఏకశిలా విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చే పండితులతో ప్రత్యేక హెూమాలు, హారతులు నిర్వహించనున్నారు.

# పదో తరగతి ఫలితాల వేళ బిగ్ అప్డేట్

**హైదరాబాద్ :**పదో తరగతి ఫలితాల కోసం విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. ఏపీ, తెలంగాణలో పదో తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకనం పూర్తయింది. తుది కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ఏపీలో ఇంటర్ ఫలితా లను విడుదల చేసారు. తెలంగాణలో ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న విడుదలకు నిర్ణయం తీసు కొన్నారు. కాగా, పదో తరగతి ఫలితాలను ఏపీలో ఈ నెల 22న విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో మాత్రం కీలక అంశం పైన ప్రభుత్వ స్పష్టత కోసం వేచి చూస్తున్నారు. ఆ క్లారిటీ వచ్చిన తరువాతనే ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది.ఏపీలో పది ఫలితాలుఏపీలో పదో తరగతి పరీక్షా పత్రాల వాల్యుయేషన్ పూర్తయింది. మార్కుల గ్రేడింగ్ ప్రక్రియ కొనసా గుతోంది. ప్రస్తుతం మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తున్నారు. ఇది కూడా దాదాపు తుది దశకు చేరుకుంది. దీంతో వారంలోపు పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సవ్యంగా కుదిరితే ఏప్రిల్ 22వ తేదీన టెన్త్ ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 6,49,884 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఇంటర్ ఫలితాల తరహాలోనే పదో తరగతి ఫలితాల వెల్లడి.. మార్కులను ప్రత్యేకంగా వాట్సప్ ద్వారా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణ పూర్తయిన తరువాత అధికారికంగా విడుదల ముహూర్తం వెల్లడించనున్నారు.తెలంగాణలోనూ పదో తరగతి మూల్యాంకనం పూర్తి చేసారు. మార్కుల జాబితాలను సిద్దం చేస్తు న్నారు. వచ్చే వారం ఈ ఫలితాల విడుదలకు అధికారులు తుది కసరత్తు కొనసాగిస్తున్నారు. కాగా, ఈ సారి ఫలితాల వేళ ప్రభుత్వం నుంచి కీలక అంశం పైన స్పష్టత రావాల్సి ఉంది. పదో తరగతి లో గ్రేడింగ్ విధానం



తొలిగించి.. మార్కులు ఇచ్చేలా తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇక.. మెమోల ముద్రణ ఎలా ఉండాలనే దాని పైన స్పష్టత ఇవ్వలేదు. దీని పైన స్పష్టత ఇస్తేనే ఫలితాలను విడుదల చేయాల్సి ఉంటుంది. వాల్యుయేషన్ పూర్తయినా.. ఈ అంశం పైన క్లారిటీ వస్తే మార్కుల జాబితాలను సిద్దం చేసి.. ఫలితాలను వచ్చే వారం విడుదల చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఫలితాల విడుదల వేళప్రభుత్వం ఈ అంశం పైన వెంటనే స్పష్టత ఇస్తే వచ్చే వారం.. ఆలస్యం అయితే నెలాఖరు లోగా ఫలితాలు విడుదల అవుతాయనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. పదో తరగతిలో గ్రేడింగ్ రద్దు చేసిన ప్రభుత్వం అంతర్గత మార్కులు (20) కొనసాగించింది. అంతర్గత మార్కులను వచ్చే ఏడాది నుంచి తొలిగించటం వలన మార్కులు తగ్గే అవకాశం ఉందని పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫలితంగా తమ సంస్థల పైన పేరెంట్స్ లో మరో రకమైన అభిప్రా యం కలిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కాగా, గ్రేడింగ్ విధానం కొనసాగించాలని.. మార్కుల ను ప్రవేశ పెడితే కార్పోరేట్ విద్యా సంస్థలు అక్రమాలకు పాల్పడుతాయని ప్రభుత్వానికి వినతులు అందాయి. దీంతో, ఇప్పుడు ప్రభుత్వం తుది నిర్ణయం వెల్లడిస్తే... పదో తరగతి ఫలితాలు వెల్లడికి మార్గం సుగమం కానుంది.

# విశాఖలో ఎకరా 99 పైసలు.. ఎంత చవక ధరో కదా

**విశాఖ:**రాష్ట్రంలో ఖరీదైన ప్రాంతం విశాఖ.. ఆ నగరంలోనే అత్యంత విలువైన ప్రదేశం రుషికొండ.. అక్కడ ఎకరా భూమి కనీసం 20 నుంచి 30 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. అంత ధర చెల్లించినా భూమి లభ్యమవడం కష్టమే.. కానీ అంత ఖరీదైన ప్రాంతంలో కేవలం 99 పైసలకే ఎకరా భూమిని లీజుకివ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా ఒకటి రెండు కాదు 99 పైసలు చొప్పున మొత్తం 21.6 ఎకరాలను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కు అప్పగించాలని మంత్రి మండలి ఆమోదం తీసుకుంది. 99 పైసలు అంటే చాలా తక్కువ. ఆ ధరకు కనీసం అడుగు జాగా కూడా ఎక్కడా దొరకదు. కానీ, ఎకరా స్థలాన్ని ఇవ్వాలని ప్రభుత్వం డిసైడ్ చేయడానికి కారణం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పై ఉన్న నమ్మకమే. దేశంలోనే అతిపెద్ద ఐటీ దిగ్గజమైన టాటా కన్సల్టెన్సీ సంస్థ తన ఆపరేషన్స్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.1370 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో రాష్ట్రానికి దాదాపు 12 వేల ఉద్యోగాలు కొత్తగా రానున్నాయి. అంతేకాకుండా టీసీఎస్ ఏర్పాటుతో విశాఖ ఐటీ హబ్ గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. అందుకే కొత్త ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం 99 పైసలకే ఎకరా భూమిని ఇవ్వాలని నిర్ణయించింది. వాస్తవానికి టీసీఎస్ కు ఉచితంగానే భూమి ఇవ్వాలని మంత్రివర్గం భావించింది. కానీ, ఎంతో కొంత ధర నిర్ణయించాల్సివుండటంతో 99 పైసలుగా నిర్ణయించారు. విశాఖను ఐటీ, ఆర్థిక రాజధానిగా చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని వాస్తవరూపంలో తీసుకువచ్చేందుకు అడుగులు వేస్తున్నారు. గత ఏడాదే టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ చర్చలు ప్రారంభించారు. అప్పట్లోనే విశాఖలో ఆపరేషన్ సెంటర్ ప్రారంభానికి టాటా సన్స్ ముందుకొచ్చింది. మరోవైపు రుషికొండపై ఉన్న మిలీనియం టవర్స్ లో కొంత స్పేస్ ను టాటా సన్స్ కు తాత్కాలికంగా అప్పగించి కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని ప్రభుత్వం భావించింది. అయితే శాశ్వత భవనం నిర్మించేందుకు టాటా సన్స్ ఆసక్తి చూపింది. దీంతో ప్రభుత్వం ఆఘమేఘాలపై భూములను కేటాయించింది. విశాఖలో ఐటీ పరిశ్రమ విస్తరణకు టీసీఎస్ యాంకర్ గా పనిచేస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సనంద్ లో టాటా మోటార్స్ కు స్థలం కేటాయించారు. ఆ తర్వాత సనంద్ దేశంలోనే ప్రఖ్యాత ఆటోమొబైల్ హబ్ గా అవతరించిందని చెబుతారు. ఇదే క్రమంలో విశాఖలో టీసీఎస్ ఏర్పాటు అవడం ద్వారా ఐటీ హబ్ గా ఎదుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కాగా, హిల్ నెంబర్ 3లో ఉన్న మిలీనియం టవర్స్ లో తాత్కాలిక కార్యకలాపాలు ప్రారంభానికి టీసీఎస్ సన్నాహాలు చేస్తోందని అంటున్నారు. వచ్చే రెండు మూడు నెలల్లోనే ఇక్కడ టీసీఎస్ ఆపరేషన్స్ ప్రారంభమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదే సమయంలో టీసీఎస్ చర్యలు తీసుకుంటోంది.

# స్మితా సబర్వాల్‌కు షాకిచ్చిన పోలీసులు

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువత అభివృద్ధి, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్ పోలీసులు నోటీసులు అందించారు. సోషల్ మీడియాలో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ సహాయంతో రూపొందించిన ఫొటోను షేర్ చేయడం ఇందుకు కారణం కావడం గమనార్హం.ఈ ఫొటో మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ఎక్స్ సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఈ పొటో మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి శైలిలో రూపొందించినట్లు ఉంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఆ ఫొటోను స్మితా సబర్వాల్ షేర్ చేశారు.నోటీసుల విషయంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. బీఎన్ఎస్‌లోని సెక్షన్ 179 ప్రకారం స్మిత్ సబర్వాల్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని సదరు అధికారి స్పష్టం చేశారు.కాగా, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 ప్రకారం కేసును



దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి.. సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ పీఎస్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటారు. ఆ నిబంధనల ఆధారంగానే స్మితా సబర్వాల్‌కు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే విభాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం చర్చనీయాంశంగా మారింది.గతంలో కూడా స్మితా సబర్వాల్ సోషల్ మీడియా పోస్టులతో చిక్కుల్లో పడ్డారు. కాగా, తాజా అంశంలో మాత్రం ఆమెకు పలువురి నుంచి మద్దతు లభిస్తోంది. ఫొటో షేర్ చేసినందుకు కూడా నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు. బావ ప్రకటనా స్వేచ్ఛ అంటే ఇదేనా? అని నిలదీస్తున్నారు. దీంతో తనకు మద్దతుగా నిలిచిన వారి పోస్టులను స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో రీట్వీట్ చేస్తున్నారు.'మొదటిసారిగా, పోలీసులు రీట్వీట్ చేసినందుకు ఒక ఐఏఎస్ అధికారిపై కేసు నమోదు చేశారు!. స్మితా సభర్వాల్, ఐఏఎస్, యువజనాభివృద్ధి, పర్యాటక సంస్కృతి ప్రధాన కార్యదర్శికి తెలంగాణ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. నేరం: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని బుద్ధిహీనంగా బుల్డోజ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె రూపొందించిన గిబ్లి చిత్రాన్ని రీట్వీట్ చేశారు. ఈరోజు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద గచ్చిబౌలి పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ వ్యవస్థను నాశనం చేస్తున్న 100 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని బుల్డోజ్ చేయడంపై సుప్రీంకోర్టు ఈరోజు కొన్ని తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది' రీట్వీట్ చేశారు.

# ప్రమాదంలో హైదరాబాద్.. అడుగంటిన భూగర్భ జలాలు.. వాటర్ ట్యాంకర్లే దిక్కు



**హైదరాబాద్ :**విశ్వనగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ లో నీటి కష్టాలు మొదలయ్యాయి. చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. జనవరి నుంచి మార్చి నెలాఖరుకే గ్రేటర్ లో భూగర్భ జలాలు 25 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. మే చివరి నాటికి ప్రమాదకర స్థాయిలో నీటి నిల్వలు మరింత పడిపోతాయని భూగర్భశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే నెలలో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ ప్రజలు నిత్యం ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు ట్రాఫిక్ రద్దీ, అకాల వర్షాలు, వరదలు అయితే తాజాగా నగర వాసులకు మరో కష్టం వచ్చి పడింది. హైదరాబాద్ నగరంలో భూ గర్భ జలాలు అడుగంటినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది జనవరితో పోలిస్తే.. ఈ ఏడాది జనవరిలో చాలా వరకు భూగర్భ జలాలు అడుగంటినట్లు గుర్తించారు. కూకట్‌పల్లి ప్రాంతంలో అత్యధికంగా 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు వెళ్లినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు కూకట్‌పల్లి జోన్‌లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే చివరినాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గినట్లు భూగర్భ జల అధికారుల సర్వేలో తేలింది. గ్రేటర్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరుల శాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది.గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు.మరోవైపు ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లో 10 మీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ప్రతీ వేసవిలో బోర్లు ఎండిపోతుండటం వల్ల నీటి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని నగర ప్రజలు వాపోతున్నారు.

# సికింద్రాబాద్‌లో మరో రైల్వే స్టేషన్

**హైదరాబాద్ :**హైదరాబాద్ బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. చర్లపల్లి తరహాలో ఇప్పుడున్న వాటి కంటే అదనపు రైలు సర్వీసులు ఇక్కడ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.అమృత్ భారత్ కింద తెలంగాణలో పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ సహా మలక్‌పేట్, మహబూబ్ నగర్, కామారెడ్డి, నిజామాబాద్, మల్కాజ్‌గిరి, ముదే?డ్, ఆదిలాబాద్, రామగుండం, కరీంనగర్.. వంటి స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి.మహబూబాబాద్, హైటెక్ సిటీ, హఫీజ్‌పేట్, జహీరాబాద్, తాండూరు, భద్రాచలం రోడ్, హుప్పుగూడ, యాదాద్రి, ఖాజీపేట్ జంక్షన్, మధిర.. వంటి రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తోంది రైల్వే మంత్రిత్వ శాఖ. మొదటి విడతలో ఆయా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే సికింద్రాబాద్, యాదాద్రి, బేగంపేట్ వంటి రైల్వే స్టేషన్ల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి కూడా. 718 కోట్ల రూపాయల వ్యయంతో సికింద్రాబాద్ అభివృద్ధి పనులను చేపట్టారు. మూడు దశల్లో ఇవి పూర్తి కానున్నాయి. వచ్చే 40 సంవత్సరాల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మితం కానుంది.అదే క్రమంలో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులూ చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తయ్యాయి. స్టేషన్ ఎంట్రీ ర్యాంప్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లాంచ్ పనులు పూర్తయ్యాయి. స్టేషన్ భవన సముదాయం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సర్కులేటింగ్ ఏరియా నిర్మాణం సాగుతోంది. 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మితం కానుంది.లిఫ్ట్, ఎస్కలేటర్ సైతం అందుబాటులోకి రానుంది హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో. కాచిగూడ, సికింద్రాబాద్ తరహాలో ఎస్కలేటర్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకోనుంది. ప్లాట్‌ఫామ్ రీసర్ఫేసింగ్ పనులు కొనసాగుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను విడుదల



చేశారు.ఇదే జాబితాలో బేగంపేట్ రైల్వే స్టేషన్ చేరింది. దీని పునర్నిర్మాణ పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి వెల్లడించారు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. పనుల పురోగతి గురించి వివరించారు.అమృత్ భారత్ కింద 38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు చేపట్టిన విషయం తెలిసిందే. పనులు జోరుగా సాగుతున్నాయి. 90 శాతం వరకు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులు కూడా త్వరలోనే పూర్తి కానున్నాయి. మరో అయిదారు నెలల్లో ఈ స్టేషన్ పూర్తిస్థాయిలో ప్రయాణికులకు అందుబాటులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. పునర్నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇదివరకటితో పోల్చుకుంటే ఎన్నో రెట్లు మెరుగైన కనెక్టివిటీతో తెలంగాణ ప్రజలకు సేవలను అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలు, అప్‌గ్రేడ్ చేసిన ఇంటీరియర్స్, సువిశాలమైన వెయిటింగ్ హాల్, ప్లాట్‌ఫామ్‌లు, సర్క్యులేషన్ ఏరియాలు, లిఫ్ట్, ఎస్కలేటర్ వంటి వసతులు ఉన్నాయని వివరించారు.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

- **దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి**
- **మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్16:** ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ది గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్దీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు.

# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !



అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్దికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం.

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు





- **ఊపిరిపీల్చుకుంటున్న రైతులు**
- **జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ**

**హైదరాబాద్,ఏప్రిల్16:** ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాల శాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలు పెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్దం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజాదర్బార్ లో ప్రజల సమస్యలు



**రావులపాలెం:**డా. బి .ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం క్యాంపు కార్యాలయంల వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆకుల రామకృష్ణ పాల్గొన్న ఈ ప్రజాదర్బార్ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ వినతులపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ప్రజాదర్బార్ లో 292 వినతులు వచ్చాయని తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖ అధికారులకు పంపుతామని తెలిపారు.గత ప్రభుత్వంలో జగన్ పేదలను మోసం చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అధికంగా వినతులు,పిర్యాదులు వస్తున్నాయని చెప్పారు.వాటిని త్వరలోనే పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాదలూరు గ్రామంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవం



**డి హిరేహల్:**డి హీరేహాళ్ మండలం కాదలూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం 7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్నిఈ నెల 8 నుంచి 22 తారీకు వరకు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ బి నాగరత్న 1000 రోజుల సంరక్షణ గురించి వివరించారు. అనంతరం నాగరత్న మాట్లాడుతూ మొదటి 1000 రోజుల గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (C M A M) అమలు చేయడం. ద్వారా పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయాలని ఈ విషయాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లోసూపర్వైజర్ బి నాగరత్న డాక్టర్ లక్ష్మీనారాయణ ఏఎన్ఎం అరుంధతిఅంగన్వాడీ టీచర్ మరియు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి....




**భీమవరం :**ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ది భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం దుర్గాప్రసాద్, కార్యదర్శి మోటుపల్లి వెంకటరావు అన్నారు. మంగళవారం భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వ హించారు. వారు మాట్లా డుతూ మా అసోసియేషన్ తరుపున ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం చేస్తామని, ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడ తామని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇప్పటికే దుకాణాల్లో తనిఖీలు చేపట్టి హెచ్చరికలు జారీ చేశామని, ఇక జరిమానాలు తప్పవని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం మన నైతిక బాధ్యత అని అన్నారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.ద

# రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్ టి యు ఏపీ) దేవరపల్లి శాఖ ఆవిర్భావం




**దేవరపల్లి:**ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడం లో ఎస్. టి. యు. యూనియన్ ముందు ఉంటుందని జిల్లా అధ్యక్షులు డేనియల్ బాబు అన్నారు. దేవరపల్లి లోని ఎస్ టి యు. సమావేశం కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయ రాజు అధ్యక్షతన జరిగింది. దేవరపల్లి మండల ఎస్ టి యు గౌరవ అధ్యక్షులుగా చల్లా క్రిష్ణ, అధ్యక్షులుగా కాటం బాబు, ప్రధాన కార్యదర్శిగా సిరిశెట్టి ఈశ్వర రావు, కోశాధికారిగా ఎస్కే భాషా, ఉపాధ్యక్షులు గా టీవీఎస్.రాంప్రసాద్, మహిళా కార్యదర్శిగా కె. ప్రేమకుమారి , జిల్లా కౌన్సిలర్ గా కిరణ్ కుమార్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యాక్షులు జాకబ్ , రాష్ట్ర నాయకులు త్రినాథ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , మహిళా కార్యదర్శులు సునీత శైలజ ,కొవ్వూరు, తాళ్లపూడి, కోరుపల్లి ఎస్ టి యు నాయకులు పాల్గొన్నారు.

# 14 నుండి మే 10 వరకు సబ్సిడి రుణాల దరఖాస్తుల రిజిస్ట్రేషన్

**ఎంపీడీవో దాసా నాయక్**



**డి హిరేహల్:**డి హిరేహల్ మండల ప్రజలకు శుభవార్త 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజి కింద ఎస్సీ ప్రజలకు మంజూరైన సబ్సిడి రుణాల కోసం ఈనెల 14 నుండి మే 10వ తేది వరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని డి హిరేహల్ యం.పి.డి.ఓ దాస నాయక్ తెలిపారు.మే 11 నుండి 20వ తేదీ వరకు యూనిట్లకు లబ్దిదారుల ఎంపిక పక్రియ జరుగుతుందని తెలిపారు.మండలములో అర్హత కలిగిన ఎస్సీ ప్రజలు రుణాల కోసం apobmms.apcfss.in వెబ్ సైట్లో నమోదు చేసుకోవా లని తెలిపారు.సబ్సిడి రుణం ధరఖాస్తు చేసుకునే ఎస్సీ లబ్దిదారుడు కచ్చితంగా తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలన్నారు.ఒక కుటుంబం నుండి ఒక్కరే మాత్రమే సబ్సిడి రుణం పొందాలని ఉద్యోగులు విద్యార్థులు సబ్బిడి రుణం పొందుటకు అనర్హులు మండల ములోని అర్హులైన లబ్దిదారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది

# టిడిపి కార్యకర్తల సమావేశానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హాజరు



**హిరేహల్:** డి హిరేహల్ మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజే విన్నపం ఏమనగా రేపు అనగా 17/4/2025 గురువారం మండలంలోని సోమలాపురం చెర్లోపల్లి ఇరువు గ్రామాల నడుమ ఉన్నటువంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా గ్రామస్థాయి అలాగే వివిధ అనుబంధ స్థాయి కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది.ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొంటున్నారు.కావున మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని కవర్ చేయాల్సిందిగా కోరడమైనది.

# తాండవ మేజర్ కాలువ పూడిక తీతకు 12లక్షల 34వేల రూపాయలుతో పనులు ప్రారంభం...



**కోటనందూరు:** రాజుపేట అగ్రహారంలో తాండవ రిజర్వాయర్ కు సంబంధించిన నాతవరం మేజర్ కాలువలో పూడిక తీత పనులను తాండవ జలాశయం చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ మేడపరెడ్డి జోగుబాబు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సీపట్నం ఎమ్మెల్యే స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాల మేరకు ఈరోజు ప్రారంభించామని, దీనివలన దిగువన ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో నీరు చేరి పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, ఈరోజు 12 లక్షల 34 వేల రూపాయల నిధులతో ఈ పనులు ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల టిడిపి అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, అప్పన్న దివానం, రుత్తల నానాజీ, చింతకాయల బుజ్జి, గుడపర్తి రాంబాబు, రాజుపేట అగ్రహారం టిడిపి ప్రెసిడెంట్ అంకంరెడ్డి రమేష్,దేవాడ అప్పలనాయుడు, దేవాడ బాబులు, చిటికెల తాతబాబు, చింతకాయల గంగరాజు, జేఈ శ్యామ్ కుమార్, డి ఈ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం సబ్ డివిజన్ కు ప్రథమ బహుమతి...



**భీమవరం:**ఉభయ రాష్ట్రాలలో సంచల నం సృష్టించిన శవం పార్సిల్ కేసులో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సబ్ డివిజన్ పోలీ సులకు ఆంధ్రప్రదేశ్ నేరపరిశోదనలో ఉత్తమ ప్రతిభ చూపిం చిన వారికి ఇచ్చేటటువంటి ఏ బి సి డి అవార్డులలో ప్రథమ బహుమతి భీమవరం సబ్ డివిజన్ కు రావడం జరిగింది. ఈరోజు అవార్డులను ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతులమీదుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ తీసుకోవటం జరిగినది.

# ఉన్నత పాఠశాలకు లాప్టాప్ బహుకరించిన పూర్వ విద్యార్థి బొల్లిన బాపిరాజు



**దేవరపల్లి:**దేవరపల్లి మండలం యర్నగూడెం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి హైదారాబాద్ నందు నివాసం ఉంటున్న ప్రముఖ పారిశ్రామికవేత్త బొల్లిన బాపిరాజు కొంతకాలం క్రితం తాను విద్య నేర్చిన బడిని సందర్శించారు స్కూల్ అవసరాలను గుర్తించి70 వేల రూపాయల విలువైన లాప్టాప్ మరియు ప్రింటర్ స్కూల్ కు పంపించారు బాల్య దశనుండీ చురుకైన క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా చదువులోనూ క్రీడల్లోనూ రాణిస్తూ 1970 పదవతరగతి బ్యాచ్ విద్యార్థిగా స్కూల్ టాపర్ గా జిల్లా ప్రథమ స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలో29వ ర్యాంక్లో నిలిచి తదుపరి ఆంధ్రా యూనివర్శిటీలో ఇంజనీరింగ్ చదివి ఎంటెక్ ఐఐటి ఖరగ్పూర్ నందు ఎలక్ట్రికల్ కంట్రోల్ ఆటోమేషన్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు అనంతరం సెంట్రల్ సైన్స్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ నందు ఉద్యోగభాద్యాలు స్వీకరించి తదుపరి ఇండస్ట్రియల్ గా ఉన్నత శిఖరాలు అధిరోహించారు వ్యవసాయం అంటే మక్కువ వున్నప్పటికీ అప్పటి స్కూల్ హెడ్ మాస్టర్ నరహరిశెట్టి రామారావు తండ్రి భాస్కరరావు ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అందుకోగలిగానని బాపిరాజు తెలిపారు ఆయన సోదరుడు పూర్వవిద్యార్థి కల్నల్ సూర్యప్రకాశరావు గతంలో రెండులక్షల యాభై వేల రూపాయలతో పాఠశాల సింహద్వారం నిర్మించారు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వూబా చంద్రరావు పూర్వవిద్యార్థులు పెన్మత్స సుబ్బరాజు కారుమంచి గణేష్ బేతాల వీరాస్వామి గద్దె శ్రీనివాస్ బొల్లిన విజయభాస్కర్ బొంతా సోమరాజు మండ సుబ్బారావు తిరుపతి ప్రసాద్ యర్నగూడెం గ్రామసమాచారం తదితరులు బాపిరాజుకి ధన్యవాదములు తెలిపారు

# రక్తదానం ఎవరెవరు చేయకూడదు? ఎన్ని నెలలకు ఒకసారి చేయవచ్చు?

రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప మానవతావాద దృక్పథం. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి సహాయపడే ఒక అద్భుతమైన అవకాశం. ప్రతి రెండు సెకన్లకు ఒకరికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం ఆ అవసరాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు, రక్తం స్వీకరించే వ్యక్తికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు?. ఎవరెవరు దూరంగా ఉండాలి అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు:** రక్తదానం చేయడం వలన దాత గ్రహీత ఇద్దరికీ అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే,ఇది ప్రాణాలను రక్షించడంలో సహాయపడుతుంది. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవం లేదా రక్తహీనత వంటి వివిధ కారణాల వల్ల రక్తం కోల్పోయిన వారికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం వారికి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడటానికి సహాయ పడుతుంది.దాత ఆరోగ్యానికి మేలు చేస్తుంది: రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం చేసినప్పుడు, మీ శరీరం కొత్త రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది . గుండె జబ్బులు , క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, రక్తదానం చేసే ముందు, మీ రక్తపోటు, పల్స్, హిమోగ్లోబిన్ స్థాయిలను వైద్యులు పరీక్షిస్తారు. ఇది మీ ఆరోగ్య స్థితి గురించి మీకు తెలియజేస్తుంది . అవసరమైతే త్వరగా చికిత్స పొందడానికి సహాయపడుతుంది. సామాజిక బాధ్యత: రక్తదానం చేయడం అనేది ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వస్తే, రక్త కొరతను నివారించవచ్చు. అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించవచ్చు. రక్తదానం చేయడం వల్ల దాతకు మానసిక సంతృప్తి కలుగుతుంది. మరొకరికి సహాయం చేయడం , వారి ప్రాణాలను కాపాడటంలో భాగం కావడం వల్ల కలిగే ఆనందం చాలా గొప్పది.

**ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు?**

రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారికి తలెత్తే ముఖ్యమైన ప్రశ్నలలో ఇది ఒకటి. సాధారణంగా, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. ఎందుకంటే, మీ శరీరం రక్త కణాలను తిరిగి ఉత్పత్తి చేయడానికి , రక్తదానం చేసిన తర్వాత కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి కొంత సమయం పడుతుంది. రక్తంలోని వివిధ భాగాల పునరుత్పత్తి సమయం వేర్వేరుగా ఉంటుంది. ప్లాస్మా 24-48 గంటల్లో, ప్లేట్‌లెట్స్ కొన్ని రోజుల్లో, ఎర్ర రక్త కణాలు 56 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతాయి. అందుకే 3 నెలల విరామం సురక్షితమైనది, ఆరోగ్యకరమైనదిగా పరిగణించ బడుతుంది. అయితే, మీ ఆరోగ్య పరిస్థితి , వైద్యుల సలహా మేరకు ఈ సమయం మారవచ్చు. రక్తదానం చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

**ఎలాంటి వారు రక్తదానం చేయకూడదు?**

రక్తదానం చేయడం చాలా మందికి సురక్షితమైనప్పటికీ, కొంతమంది వ్యక్తులు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు, 50 కిలోల కంటే తక్కువ బరువు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఏదైనా ఇతర ఇన్ఫెక్షన్ ఉన్నవారు పూర్తిగా కోలుకునే వరకు రక్తదానం చేయకూడదు. హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, సిఫిలిస్ మరియు క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధులు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. గర్భిణీ, పాలిచ్చే తల్లులు రక్తదానం చేయకూడదు. టాటూలు లేదా పియర్సింగ్ చేయించుకున్నవారు కనీసం 6 నెలల వరకు రక్తదానం



చేయకూడదు. రక్తహీనత ఉన్నవారు రక్తదానం చేయకూడదు. రక్తదానం చేయడానికి ముందు హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించుకోవడం ముఖ్యం. తీవ్రమైన గుండె సమస్యలు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. కొన్ని రకాల మందులు వాడుతున్నవారు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పడం ముఖ్యం.

**రక్తదానం చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** రక్తదానం చేయడానికి ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. రక్తదానం చేయడానికి ముందు బాగా నీరు త్రాగాలి. ఆరోగ్య కరమైన భోజనం చేయాలి.తగినంత విశ్రాంతి తీసుకోవాలి. అంతే కాకుండా మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పాలి.రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప విలువైన పని. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి , సమాజానికి సహాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం. మీరు రక్తదానం చేయడానికి అర్హులైతే, తప్పకుండా రక్తదానం చేయండి.మీ రక్తదానం ఎవరికో ఒకరికి ప్రాణదానం చేయగల దు! రక్తదానం చేయడానికి ముందు మీ దగ్గర్లోని రక్తదాన కేంద్రాన్ని సందర్శించి, మరింత సమాచారం తెలుసుకోవడం మంచిది. మీ ఆరోగ్యం ,ఇతరుల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించండి. రక్తదానంతో జీవితంలో వెలుగునింపండి.

# భారీ భూకంపం-హడలిపోయిన జనం

పొరుగుదేశం ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఆ దేశ ఉత్తర ప్రాంతాన్ని వణికించింది. తీవ్ర భయాందోళనలకు గురి చేశాయి. ఇటీవలే మయన్మార్, థాయ్‌లాండ్‌లల్లో సంభవించిన భూకంపాలు మిగిల్చిన విషాదాన్ని ఇంకా విస్మరించకముందే భూమి ప్రకంపించడం ఉలిక్కిపడేలా చేసింది. సరిహద్దు ప్రాంతం కావడం వల్ల తజకిస్తాన్, కిర్గిజిస్తాన్‌లోనూ ప్రకంపనలు నమోదయ్యాయి. దీనివల్ల ప్రాణ, ఆస్తినష్టం చోటు చేసుకున్నట్లు సమాచారం లేదు. కొన్ని ప్రాంతాల్లో నివాసాలు బీటలు వారినట్లు వార్తలు అందుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్ సహా మూడు దేశాల్లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు నమోదయ్యాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.6గా రికార్డయింది. ఈ తెల్లవారు జామున సరిగ్గా 4:43 నిమిషాలకు ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతం బఘ్లాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించింది. ఉపరితలం నుంచి 121 కిలోమీటర్ల లోతున టెక్టానిక్ ప్లేట్స్‌లల్లో చోటు చేసుకున్న పెను కదలికల వల్ల భూమి ప్రకోపించినట్లు యూరోపియన్ మిడ్‌టెర్రయిన సెస్మాలజీ సెంటర్ వెల్లడించింది. బఘ్లాన్ సిటీకి తూర్పు దిశగా 164 కిలోమీటర్ల దూరంలో ఉన్న




సరిహద్దు ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించినట్లు తెలిపింది. తజకిస్తాన్, కిర్గిజిస్తాన్‌లతో సరిహద్దులను పంచుకునే ప్రాంతం ఇది. ఫలితంగా ఆయా దేశాల్లో కూడా తేలికపాటి ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం సంభవించిన వెంటనే స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తరువాత కూడా స్వల్ప స్థాయిలో ప్రకంపనలు సంభవించడం వల్ల ఇళ్లల్లోకి వెళ్లడానికి వెనుకాడారు. చాలా సేపటి వరకు రోడ్ల మీదే గడిపారు.ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తినష్టం సంభవించినట్లు ఇప్పటివరకు సమాచారం అందలేదు. కొన్ని చోట్ల పలు నివాసాలు బీటలు వారినట్లు వార్తలొస్తోన్నాయి. భూకంపాలు సంభవించే అవకాశం అత్యధికంగా ఉండే దేశాలతో కూడిన రింగ్ ఆఫ్ ఫైర్లో ఆఫ్ఘనిస్తాన్ లేదు.అయినప్పటికీ- ఈ మధ్య కాలంలో ఇక్కడ తరచూ భూమి ప్రకంపిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది ఆఫ్ఘన్. కెనడా, అమెరికా, మెక్సికో, గ్వాటెమాలా, కోస్టారికా, చిలీ, పెరు, ఈక్వెడార్, కొలంబియా, రష్యా, జపాన్, ఫిలిప్పీన్స్, ఇండొనేసియా, పపువా న్యూగినియా, న్యూజిలాండ్.. రింగ్ ఆఫ్ ఫైర్ దేశాలు. 2023 అక్టోబర్‌లో ఆఫ్ఘనిస్తాన్ పశ్చిమ ప్రాంతంలో సంభవించిన భారీ భూకంపంలో అంచనాలకు మించి ప్రాణ, ఆస్తినష్టం సంభవించిన విషయం తెలిసిందే. హెరాత్ సిటీలో భూమి ప్రకోపించిన ఘటనలో 1,500 మంది వరకు మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు. భూకంపం సంభవించిన గ్రామాలన్నీ పూర్తిగా నేలమట్టం అయ్యాయి అప్పట్లో.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు : మన్నే కళ్యాణ్



**మనోహరబాద్** : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కొనయపల్లి గ్రామానికి చెందిన మన్నే కళ్యాణ్ తన సొంత ఖర్చుతో గ్రామంలోని చౌరస్తా లో వేసవి కాలంలో ఎండల తీవ్రతను అ డి గా వి ం చే ం ద ు క ు ప్రయాణికులు, బాటసారుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మన్నే కళ్యాణ్ తెలిపారు, ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో క్రమం తప్పకుండ బాటసారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కుల మతాలకు అతీతంగా చల్లని తాగునీటిని అందించాలనే ఉద్దేశతో చల్లని కుండా నీటిని ప్రతి సంవత్సరం కూడా ఇలాగే బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేస్తానని అందులో భాగంగానే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు, బాటసారుల కోసం అలోచించి వారి కోసం మన్నే కళ్యాణ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని పలువురు గ్రామస్తులు పేరొన్నారు, ఈ కార్యక్రమంలో మహేష్,సురేష్, విశాల్, ప్రేమ్, సుధాకర్, విష్ణు,యాదగిరి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నక్కవాగు కాలుష్యం జలాలు మంజీరా నదిలోకి రాకుండా అరికట్టకపోతే.. మంజీరా నది మరో మూసి నదే







**భవిష్యత్ తరాల కోసం నక్కవాగు విషపు కోరలు నుండి మంజీరా నది జలాలను కాపాడుకోవాలి...**
**ఏటిగడ్డ లింగంపల్లి గ్రామ ప్రజలకు నష్టం కలిగే మంజీరా నదిపై నిర్మించిన చెక్ డ్యాం ను తొలగించాలి..**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**
**ఏటిగడ్డ లింగంపల్లిలో సిపిఎం పార్టీ బృందం పర్యటన**

**చౌటకూర్// ఏప్రిల్ 16:**
నక్క వాగు కాలుష్యం నీళ్లు మంజీరా నది లోకి రాకుండా అరికట్టకపోతే " మంజీరా నది మరో మూసినదే" అవుతుందని మంజీరా నది పరివాహక ప్రాంతను కాలుష్యం నీళ్ళ నుండి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.చౌటకూర్ మండలం ఏటిగడ్డ లింగంపల్లి గ్రామం వద్ద నక్క వాగు నుండి మంజీరా నదిలోకి కాలుష్యం నీళ్లు కలుస్తున్న ప్రాంతాన్ని సిపిఎం పార్టీ బృందం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, జి సాయిలు, ఆందోల్ ఏరియా కార్యదర్శి విద్యాసాగర్ ఈరోజు గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు. మంజీరా నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ పరిశ్రమల నుండి వెదజల్లే కాలుష్యం నీళ్లతో నక్కవాగు పూర్తిగా కలుషితమైందని, నక్క వాగు నుండి ఏటిగడ్డ లింగంపల్లి వద్ద మంజీరా నదిలోకి కాలుష్యం నీళ్లు చేరడంతో మంజీరా జలాలు కలుషిమౌతున్నాయని అన్నారు. ఒకప్పుడు స్వేచ్ఛమైన అమృతం లాంటి తీయటి మంజీర జలాలు నేడు కాలుష్యం కూరలతో విషం చిమ్ముతున్నదని అన్నారు తాగడానికి స్నానాలకు వంటలకు పశువులు తాగడానికి అన్నిటికీ మంజూరు నీళ్లే దిక్కుగా ఉండేవని కానీ నేడు కనీసం పశువులు సైతం తాగే పరిస్థితిలో లేవని అన్నారు ఆ ప్రాంతమంతా కంపు వాసనతో గాలి పీల్చుకోలేని పరిస్థితిలో ఏటిగడ్డ లింగంపల్లి ప్రజలు ఉన్నారని అన్నారు చర్మ అంటవ్యాధులు వస్తున్నాయని అన్నారు ఏరును గుర్రపు డెక్క పిచ్చి మొక్కలు పూర్తిగా కప్పేశాయని అన్నారు ఇదే పరిస్థితి ఉంటే గ్రౌండ్ వాటర్ సైతం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. నక్క వాగు కాలుష్యం పోరాల నుండి మంజీరా నది జలాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో మంజీరా నది మరో మూసినది కాక తప్పదని అన్నారు.. భవిష్యత్ తరాల కోసం మంజీర నది జలాలను కాపాడుకోవాలని అన్నారు.. అధికారులకు విన్నవించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పోరాటం అమృతం చేస్తుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు మాట్లాడుతూ మంజీరా నది జలాలు ఇక్కడ ప్రజలకు ప్రాణాధారం అని, అవే కలుషితమైపోతే ప్రజలు బతుకులేని పరిస్థితిలో ఉంటారని అన్నారు కాపాడుకోవడానికి ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.సిపిఎం ఏరియా కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ ఏటిగడ్డ లింగంపల్లిలో ప్రజలకు నష్టం చేసే మంజీరా నది మీద నిర్మించిన చెక్ డాం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ప్రజలకు అండగా సిపిఎం ఉంటుందని పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి రాజు, కృష్ణ, శ్రీహరి,సదానందం, మల్లేశం, గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## మహనీయులు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని రాజకీయాలకు ముడిపెట్టడం సరి కాదు

**బక్కి వెంకటయ్య-తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్**



రోజున దౌల్తాబాద్ మండలం ముబ్రస్ పూర్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదు.విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ర్యాలీ అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించే క్రమంలో అంబేద్కర్ గారికి పూలమాలలు వేసే సందర్భంలో గౌరవ ఎమ్మెల్యే గారి చేతిలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జెండాను విగ్రహం కింద ఉన్న దళిత వ్యక్తికి అందు కోమని చెప్పి కిందికి ఇవ్వడం తో ఆ వ్యక్తి పట్టు కోనందున జెండా కింద పడటం జరిగింది.ఆ సందర్భాన్ని ఉద్దేశించి పలు రాజకీయ పార్టీలు,పార్టీల నాయకులు రాజకీయాలకు ముడిపెట్టడం సరి కాదు.జెండా కిందకు అందజేసే క్రమం లో ప్రత్యక్ష సాక్షిగా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య గారు,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ గార్లు ఉన్నాము.ఎంఎల్ఏ గారు జండా ను పడేస్తే మేం అక్కడే ఖండించే వారిమీ. రాజకీయాల పరంగా ఎం అయిన విమర్శలు అంటే రాజకీయాల మట్

## మద్యం మత్తులో ఓ వ్యక్తి చెరువులో పడి మృతి

**పేట్ బషీరాబాద్,**
:మద్యం మత్తులో వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూలపల్లి లింగయ్య చెరువు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం రితియాకర్ విలేజ్, తివర్తి తాలూకా, కోర్బా జిల్లా, చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన సాజన్ కుమారుడు ఊరేటి శివ వయస్సు (33), గత కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ నగరానికి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత రెండు నెలల నుండి దూలపల్లి లోని సంజన అపార్ట్మెంట్లో పనులు చేసుకుంటూ లేబర్ క్యాంపు లో ఉంటున్నాడు కాగా తేదీ11.4.2025 రోజు సాయంత్రం పనులు ముగించుకొని లేబర్ క్యాంపుకు వెళ్లాడు. అనంతరం మద్యం అలవాటు ఉండడంతో మద్యం సేవించేందుకు అందాజ రాత్రి 8.30 గంటల కు దూలపల్లి లింగయ్య చెరువు వద్ద ఉన్న మద్యం దుకాణానికి వెళ్ళాడు. అక్కడ మద్యం సేవించి వస్తుండ గా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. 13. 4. 2025 రోజు సాయంత్రం 6 గంటలకు డైల్ 100 ద్వారా దూలపల్లి లింగయ్య చెరువులో ఓ గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం ఉన్నట్లు పేట్ బషీరాబాద్ పోలీసులకు సమాచారం వచ్చింది. ఈ మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటికి తీసి పరిశీలించారు. మృతుడు బ్లూ కలర్ త్రీ ఫోర్త్ ప్యాంట్, పర్పుల్ కలర్ నెక్ టీ షర్ట్ ధరించి ఉన్నాడు. కుడి చేతిపై శివ అనే పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి సమాచారం తెలుసుకునేందుకుచుట్టుపక్కల అన్నిపోలీస్ స్టేషనులకు సమాచారం అందించారు.అదేవిధంగా అన్ని బస్, రైల్వే స్టేషన్లు, ప్రధాన కోడళ్ళు, నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద మృతుడి ఫోటోతో కలిగి ఉన్న నోటీసులను అంటించారు. ఇది చూసిన మృతుని బంధువులు 15.4.2025 పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చి మృతుడు శివ మా కుటుంబ సభ్యులే అని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు



కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎంపీ రఘునందన్ రావు ఎక్కడ?

**మెదక్ ఎంపీ సామాన్యులకు దూరంగా ఉన్నాడు**
**పెద్దల ముచ్చట్లకే ముందడుగు వేస్తున్న మెదక్ ఎంపీ**
**ఇలాంటి ఎంపీ ఉండడం చాలా బాధాకరం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు రాజశేఖర్**



**దుబ్బాక టౌన్, ఏప్రిల్ 16**
ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని పట్టించుకోకుండా ఎండిన పంటలు ఎండినట్లు గా పలు మాధ్యమికాల్లో కనిపిస్తున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎందుకు నోరు మెదపడం లేదని రాష్ట్ర భారత రాష్ట్ర సమితి నాయకులు ఆశ రాజశేఖర్ మండిపడ్డారు తెలం గాణ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణగా ఉన్నదని ఈనాడు ఆత్మ హత్యలు చేసుకుని రైతుల పక్షాన మాట్లాడే నైతిక బాధ్యత రఘునందన్ రావుకు లేదా అని ఆయన ప్రశ్నించారు కేవలం భూములు పెద్దవాళ్ల విషయాలలో మాత్రమే ఆయన కనిపిస్తు న్నారని అంతేకానీ పేద చితికిన బతుకుల్లో వెలుగు నింపే ఆలోచన ఆయనకు లేదని ఆయన ఎద్దేవా చేశారు తప్పకుండా ఆయన చేసిన అన్యాయమే మళ్లీ ఆయనకు తిరిగి ఓట్ల రూపంలో ప్రజలు బుద్ధి చెప్తారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో పరిసర స్వామి అఖిల్ బాల్రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : ఆర్డీవో జయ చంద్ర రెడ్డి

**తూప్రాన్** : మండలాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళ పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటి కప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు రైస్ మిల్లులలో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిత్యం చూడాలని అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారులు సంబంధిత శాఖ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో జయ చంద్రారెడ్డి సూచించారు, ఈ సమావేశంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్,


## ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!



ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుం టారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసు కోలేని వారు,బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుం టారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది.ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు.బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## కిడ్నీ డ్యామేజ్‌కి మూత్రం రంగు మార్పులు సంబంధం ఏమిటి?

కిడ్నీలు, మన శరీరంలోని నిశ్శబ్ద హీరోలు. అవి మన శరీరంలో రక్తాన్ని శుద్ధి చేస్తూ, వ్యర్థాలను తొలగిస్తూ, శరీరంలో నీటిని సమతుల్యం చేస్తూ, రక్తపోటును నియంత్రిస్తూ, ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. అంత ముఖ్యమైన పనులు చేసే ఈ అవయవాల గురించి మనం ఎంత శ్రద్ధ తీసుకుంటున్నాం? చాలాసార్లు, మన కిడ్నీలు అనారోగ్యానికి గురైనప్పుడు మనకు వెంటనే తెలియదు. కిడ్నీ వ్యాధి చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది, ప్రారంభ దశలో లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. అందుకే, ప్రారంభ లక్షణాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.మీ కిడ్నీలు సరిగా పనిచేయకపోతే, మీ శరీరం మీకు కొన్ని హెచ్చరిక సంకేతాలను పంపుతుంది. ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే, మీరు వెంటనే చికిత్స తీసుకోవచ్చు. కిడ్నీ వ్యాధి తీవ్రతరం కాకుండా నివారించవచ్చు. ప్రారంభ దశలో గుర్తించదగిన కొన్ని ముఖ్యమైన లక్షణాలను ఇప్పుడు చూద్దాం..మూత్రవిసర్జనలో మార్పులు: ఇది చాలా ముఖ్యమైన ప్రారంభ సంకేతం. సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ మూత్రం రావడం. ముఖ్యంగా రాత్రిపూట ఎక్కువగా మూత్రం రావడం (నిక్టురియా) కిడ్నీ సమస్యకు సంకేతం కావచ్చు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు, అవి మూత్రాన్ని సరిగా కేంద్రీకరించలేవు, దీనివల్ల మూత్రం పరిమాణం పెరుగుతుంది. అంతే కాకుండా మూత్రం రంగు ముదురు పసుపు రంగులో లేదా టీ రంగులో ఉండటం. కొన్నిసార్లు మూత్రంలో రక్తం కూడా కనిపించవచ్చు (హెమటూరియా). ఇది చాలా ప్రమాదకరమైన సంకేతం . ఇలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మూత్రంలో ఎక్కువ నురుగు కనిపించడం ప్రోటీన్ లీకేజీకి సంకేతం కావచ్చు. కిడ్నీలు ప్రోటీన్‌ను వడపోయలేనప్పుడు, అది మూత్రం ద్వారా బయటకు వెళుతుంది, దీనివల్ల మూత్రం నురుగుగా వస్తుంది. మూత్రవిసర్జన సమయంలో నొప్పి, మంట లేదా ఇబ్బందిగా అనిపించడం మూత్రనాళ సంక్రమణం (యుటిఐ) లేదా ఇతర



కిడ్నీ సమస్యలకు సంకేతం కావచ్చు.శరీరంలో వాపులు (ఎడెమా): కిడ్నీలు శరీరంలోని అదనపు ద్రవాన్ని , వ్యర్థాలను తొలగించడంలో సహాయపడతాయి. కిడ్నీలు సరిగా పనిచేయనప్పుడు, అదనపు ద్రవం శరీరంలో పేరుకుపోతుంది, దీనివల్ల వాపులు వస్తాయి. కాళ్ళు, చీలమండలు మరియు పాదాలలో వాపులు రావడం. ఇది కిడ్నీ వ్యాధి యొక్క సాధారణ లక్షణం. గురుత్వాకర్షణ కారణంగా, ద్రవం కాళ్ళలో , పాదాలలో ఎక్కువగా పేరుకుపోతుంది. ముఖ్యంగా ఉదయం కళ్ళ చుట్టూ వాపులు కనిపించడం కూడా కిడ్నీ సమస్యకు సంకేతం కావచ్చు. కొన్నిసార్లు చేతులు,ముఖంలో కూడా వాపులు రావచ్చు. అలసట మరియు బలహీనత: కిడ్నీలు ఎరిత్రోపోయిటిన్ (EPO) అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి, ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి ఎముక మజ్జకు సంకేతాలను పంపుతుంది. కిడ్నీ వ్యాధి ఉన్నప్పుడు, తక్కువ EPO ఉత్పత్తి అవుతుంది, దీనివల్ల రక్తహీనత (అనీమియా) వస్తుంది. రక్తహీనత కారణంగా, శరీరానికి తగినంత ఆక్సిజన్ అందదు, దీనివల్ల అలసట, బలహీనత , నీరసం వస్తాయి. సాధారణ పనులు చేసినా కూడా చాలా అలసటగా అనిపించడం. శరీరం నీరసంగా, బలహీనంగా ఉండటం. ఆలోచనలు సరిగా లేకపోవడం , ఏకాగ్రత పెట్టలేకపోవడం.చర్మం దురద: కిడ్నీలు రక్తంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడతాయి. కిడ్నీలు సరిగా పనిచేయనప్పుడు, వ్యర్థాలు రక్తంలో పేరుకుపోతాయి, దీనివల్ల చర్మం దురదగా అనిపిస్తుంది. చర్మంపై దద్దుర్లు లేకుండానే తీవ్రమైన దురద రావడం. ఇది ముఖ్యంగా రాత్రిపూట ఎక్కువగా ఉంటుంది.వెన్ను లేదా పక్కటెముకల నొప్పి: కొంతమందికి కిడ్నీ వ్యాధి కారణంగా వెన్ను లేదా పక్కటెముకల ప్రాంతంలో నొప్పి వస్తుంది. ఇది కిడ్నీ ఇన్ఫెక్షన్ లేదా కిడ్నీలో రాళ్ల కారణంగా కావచ్చు. వెనుక వైపు పక్కటెముకల క్రింద నిరంతరాయంగా నొప్పి రావడం లేదా అప్పుడప్పుడు నొప్పి రావడం.వికారం, వాంతులు , ఆకలి లేకపోవడం: రక్తంలో వ్యర్థాలు పేరుకు పోవడం వల్ల వికారం, వాంతులు , ఆకలి లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. ఉదయం లేవగానే వికారంగా అనిపించడం, వాంతులు రావడం. ఆహారం తినాలనిపించకపోవడం ,బరువు తగ్గడం. నోటిలో లోహ రుచి లేదా అమ్మోనియా వాసన: రక్తంలో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల నోటిలో లోహ రుచి లేదా అమ్మోనియా వాసన వస్తుంది.ఆహారం రుచి మారినట్లు అనిపించడం లేదా నోటిలో లోహ రుచిగా ఉండటం. శ్వాసలో అమ్మోనియా వాసన రావడం.అయితే ఈ లక్షణాలు కనిపించి నంత మాత్రాన మీకు కిడ్నీ వ్యాధి ఉందని కచ్చితంగా చెప్పలేము. కానీ, ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదు. మీకు ఈ లక్షణాలలో ఏవైనా కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ప్రారంభ దశలో కిడ్నీ వ్యాధిని గుర్తిస్తే, సరైన చికిత్స , జీవనశైలి మార్పులతో వ్యాధిని నియంత్రించవచ్చు.తీవ్రతరం కాకుండా నివారించవచ్చు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# రాజీవ్ యువ వికాస్ గడువును పెంచాలి

**బ్యాంకు లింకెజ్ లేకుండా రుణాలు అందించాలి.**
**అంబేడ్కర్ అభయాస్తం ను యుద్ధ ప్రాతిపదిక అమలు చేయాలి.**
**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**ఉమ్మడి వరంగల్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ గడువును పెంచి బ్యాంక్ లింకెజ్ లేకుండా దరఖాస్తు దారులకు రుణాలు అందించాలని, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ లో డిబిఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ శాఖ గత 10 సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకుండ, యాక్షన్ ప్లాన్ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇపుడైన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని బ్యాంక్ లింకెజ్ లేకుండా చిత్తశుద్ధితో అమలు చేసి రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయాస్తం పథకాన్ని యుద్ద ప్రాతి పదికన అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలను ఎటువంటి షరతులు లేకుండా అందించాలని చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కిరణ్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**పెన్ పహాడ్** ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడేను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి జడ వెంకన్న ప్రజా నాట్య మండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన భోయిన వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా నాయకుల గుండా రమేష్ తో కలిసి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... శ్రమకు తగ్గ ఫలితం దగ్గ ఫలితం దక్కాలని, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా అమెరికా దేశంలోని చికాగో నగరంలో ఉద్యమించిన కార్మిక శక్తి ప్రపంచమంతా ఏకమై యాజమాన్య మెడలు వంచి రోజుకు 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న గొప్ప రోజు మేడే అని కానీ నేటి పాలకులు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారి మళ్ళీ 12 గంటల పని విధానం తీసుకువచ్చారని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాలను కూల ద్రోసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్న ఎన్డీఏ పాలకుల నిజస్వరూపాన్ని కార్మికుల లోకం యావత్తు గమనించి భవిష్యత్తులో వారికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తగు సమయం వచ్చినప్పుడు తగు రీతిలో బుద్ధిచెప్పాలని ఆయన కార్మిక లోకానికి విజ్ఞప్తి చేశారు

# మాంసాహారంపై నిషేధం..శాకాహారానికే ఈ నగరాల్లో ప్రాధాన్యత ఎందుకు?

భారతదేశం, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు , ఆహారపు అలవాట్లకు నిలయం. ఇక్కడ, శాకాహారం , మాంసాహారం రెండూ సమానంగా ప్రాచుర్యం పొందాయి. ఆహారపు అలవాట్లు ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. చాలా మంది మాంసాహారులు ఉన్నప్పటికీ, కొన్ని నగరాలు శాంతి, మతపరమైన కారణాల వల్ల మాంసాహారాన్ని నిషేధించాయి. మరికొన్ని నగరాలు మాత్రం పాక్షికంగా నిషేధించాయి. మాంసాహార నిషేధం వెనుక కారణాలు: మాంసాహార నిషేధానికి ప్రధాన కారణం మతం , సంస్కృతి. జైన మతం , హిందూ మతం వంటి కొన్ని మతాలు అహింసను బోధిస్తాయి. ఈ మతాలను అనుసరించే వారు జంతువులను చంపడం లేదా మాంసం తినడం పాపం గా భావిస్తారు. ఈ కారణం వల్ల, కొన్ని నగరాలు,ముఖ్యంగా మతపరమైన ప్రాముఖ్యత కలిగిన నగరాలు మాంసాహారాన్ని నిషేధించాయి. కొన్నిచోట్లపండుగలు,ప్రత్యేక సందర్భాలలో మాంసాహారాన్ని నిషేధిస్తారు. ఇది మతపరమైన భావాలను గౌరవించడం.

వారణాసి, ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి హిందువులకు పవిత్రమైన నగరంగా పేరుగాంచింది. గంగానది ఒడ్డున వెలసిన ఈ నగరంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. వారణాసిలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో మాంసాహారాన్ని నిషేధించారు. విశ్వనాథ్ ఆలయం, దశాశ్వమేధ ఘాట్ వంటి ప్రదేశాల పరిసరాల్లో మాంసం అమ్మడం, తినడం చట్టవిరుద్ధం. మతపరమైన భావనలను గౌరవించడమే దీని ప్రధాన ఉద్దేశం. పండుగల సమయంలో ఈ నిషేధం మరింత కఠినంగా అమలు చేస్తారు. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాకుండా, కొన్ని నిర్దిష్ట ప్రదేశాల్లోనే ఈ నిషేధం ఉంటుంది. పర్యాటకులు, స్థానికులు ఈ నియమాన్ని గౌరవిస్తారు. హరిద్వార్, ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ కూడా హిందువులకు ముఖ్యమైన పుణ్యక్షేత్రం. కుంభమేళా వంటి పెద్ద పండుగలు ఇక్కడ జరుగుతాయి. హరిద్వార్‌లో మాంసాహారం అమ్మడం,తినడం పూర్తిగా నిషేధించారు. ఈ నగరం పవిత్రమైనదిగా భావించబడుతుంది, అందుకే ఇక్కడ మాంసం, మద్యం వంటి వాటిని నిషిద్ధం చేశారు. లక్షలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. వారి మతపరమైన భావనలను గౌరవిస్తూ ఈ నిషేధం కొనసాగుతోంది.



హరిద్వార్‌లో కేవలం శాకాహార హోటళ్లు, రెస్టారెంట్లు మాత్రమే కనిపిస్తాయి. మాంసాహారం కోసం వెతికినా దొరకదు. ఇది ప్రభుత్వ నిబంధన, స్థానికులు కూడా దీనిని పాటిస్తారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: హరిద్వార్‌తో పాటు రిషికేశ్ కూడా ఉత్తరాఖండ్‌లో పవిత్ర నగరంగా గుర్తింపు పొందింది. యోగాకు, ఆధ్యాత్మిక చింతనకు రిషికేశ్ ప్రసిద్ధి. ఇక్కడ గంగానది స్వచ్ఛంగా ప్రవహిస్తుంది. రిషికేశ్‌లో కూడా మాంసాహారం పూర్తిగా నిషేధం. హరిద్వార్ మాదిరిగానే, రిషికేశ్ కూడా మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం కావడం వల్ల ఈ నిషేధం అమల్లో ఉంది. ఇక్కడకు వచ్చే యాత్రికులు, యోగా సాధకులు శాకాహార భోజనాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. రిషికేశ్‌లో అనేక ఆశ్రమాలు, యోగా కేంద్రాలు ఉన్నాయి. వాటి చుట్టూ పూర్తిగా శాకాహార వాతావరణం ఉంటుంది.

పాలితానా, గుజరాత్: గుజరాత్‌లోని పాలితానా జైన మతస్తులకు అత్యంత పవిత్రమైన ప్రదేశం. ఇక్కడ శత్రుంజయ కొండపై వందలాది జైన దేవాలయాలు ఉన్నాయి. పాలితానా ప్రపంచంలోనే మొట్టమొదటి పూర్తిగా శాకాహార నగరంగా గుర్తింపు పొందింది. 2014లో ఇక్కడ మాంసాహారం అమ్మకం, వధించడం పూర్తిగా నిషేధించారు. జైన మతం అహింసను బోధిస్తుంది. అన్ని జీవుల పట్ల దయ కలిగి ఉండాలని చెబుతుంది. పాలితానాలో జంతువులను వధించడం కూడా నేరం. ఇక్కడ కనీసం గుడ్లు కూడా అమ్మరు. పాలితానాలో కేవలం శాకాహార భోజనం మాత్రమే లభిస్తుంది. ఈ నియమాన్ని స్థానికులు, పర్యాటకులు అందరూ తప్పకుండా పాటిస్తారు.

మైసూర్, కర్ణాటక : కర్ణాటకలోని మైసూర్ చారిత్రక నగరం. ఇక్కడ చాముండి కొండలు ప్రసిద్ధి. మైసూరులోని చాముండి కొండలు, నగరంలోని కొన్ని దేవాలయాల పరిసర ప్రాంతాల్లో మాంసాహారాన్ని నిషేధించారు. చాముండేశ్వరి దేవి ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయ పరిసరాల్లో మాంసం అమ్మడం, తినడం నిషిద్ధం. పండుగలు, ప్రత్యేక దినాల్లో ఈ నియమాన్ని మరింత కఠినంగా అమలు చేస్తారు. మైసూర్ నగరంలోని మిగతా ప్రాంతాల్లో మాంసాహారం లభిస్తుంది, కానీ పవిత్ర ప్రదేశాల్లో మాత్రం నిషేధం కొనసాగుతోంది. పుష్కర్, రాజస్థాన్: రాజస్థాన్‌లోని పుష్కర్ చిన్న పట్టణం, కానీ ఇది హిందువులకు ముఖ్యమైన తీర్థ స్థలం. ఇక్కడ బ్రహ్మదేవుడి ఆలయం ఉంది. పుష్కర్ సరస్సు చుట్టూ అనేక దేవాలయాలు ఉన్నాయి. పుష్కర్ పట్టణంలో మాంసాహారం అమ్మకం, తినడం నిషేధం. పుష్కర్ పవిత్రమైన ప్రదేశం కావడంతో ఈ నియమం అమల్లో ఉంది. ఇక్కడకు వచ్చే భక్తులు శాకాహార భోజనాన్ని స్వీకరిస్తారు. పుష్కర్‌లో చాలా వరకు రెస్టారెంట్లు శాకాహార వంటకాలను మాత్రమే అందిస్తాయి. పర్యాటకులు కూడా ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తారు.

మధుర, ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్‌లోని మధుర శ్రీకృష్ణుడి జన్మస్థలంగా ప్రసిద్ధి. మధుర, వృందావనం హిందువులకు పవిత్రమైన నగరాలు. మధురలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కృష్ణ జన్మభూమి, ద్వారకాధీష్ ఆలయం వంటి ప్రదేశాల చుట్టూ మాంసాహారాన్ని నిషేధించారు. మధురను పవిత్ర నగరంగా పరిగణించడం వల్ల ఈ నిషేధం కొనసాగుతోంది. పండుగలు, జన్మాష్టమి వంటి ప్రత్యేక సందర్భాల్లో ఈ నియమాలు మరింత కఠినంగా ఉంటాయి. మధుర నగరంలోని ఇతర ప్రాంతాల్లో మాంసాహారం అందుబాటులో ఉన్నప్పటికీ, పవిత్ర స్థలాల పరిసరాల్లో మాత్రం శాకాహారం మాత్రమే అనుమతిస్తారు. భారతదేశంలోని ఈ ప్రాంతాలలో మతపరమైన, సాంస్కృతిక కారణాల వల్ల మాంసాహారం నిషేధించబడింది. ఈ నియమాలు ఆయా ప్రాంతాల విశిష్టతను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి సహాయపడతాయి. ఈ నగరాలను సందర్శించేటప్పుడు, ఈ నియమాలను గౌరవించడం ముఖ్యం.

# దేవునికి ఇష్టమైన ఈ పండు తింటే.. శరీరంలో సర్వ రోగాలు మాయం!

వేసవి కాలం వచ్చిందంటే చాలు, మార్కెట్లో రకరకాల పండ్లు దర్శనమిస్తాయి. మామిడి, పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! వీటిలో కొన్ని మనకు బాగా తెలిసినవి, కొన్ని అంతగా తెలియనివి. అలాంటి వాటిలో ఒకటి వెలగపండు. దేవాలయాల్లో దేవుళ్లకు ఈ పండును నైవేద్యంగా సమర్పిస్తారు. ముఖ్యంగా వినాయకచవితి వచ్చిందంటే చాలు.. గణనాథుడికి సమర్పిస్తాం. విఘ్నేశ్వరుడికి ఇది ఎంతో ఇష్టమైన పండు. అలాగే, ఆయుర్వేదం ప్రకారం, ఈ పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. చూడటానికి బూడిద రంగులో గట్టిగా ఉండే ఈ పండు లోపల గుజ్జు మాత్రం తియ్యగా, పుల్లగా, వగరుగా కలిసిన రుచిని కలిగి ఉంటుంది. కొందరికి ఈ రుచి బాగా నచ్చుతుంది, కొందరికి అంతగా నచ్చకపోవచ్చు. కానీ రుచి ఎలా ఉన్నా, వెలగపండు ఆరోగ్యానికి మాత్రం ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో దాగున్న ప్రయోజనాలు తెలిస్తే, మీరు కూడా తప్పకుండా దీన్ని మీ ఆహారంలో చేర్చుకుంటారు. వెలగపండు – పోషకాల నిధి: వెలగపండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు, పోషకాల గని కూడా. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, విటమిన్ బి కాంప్లెక్స్, పొటాషియం, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరం. జీర్ణక్రియకు దివ్యౌషధం: వెలగపండు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది, తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు దూరమవుతాయి. విరేచనాలు, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారికి వెలగపండు మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. వెలగపండును తరచూ తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. శక్తిని పెంచే వెలగపండు: వెలగపండు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి త్వరగా



శక్తిని అందిస్తాయి. నీరసంగా, అలసటగా అనిపించినప్పుడు వెలగపండు తినడం వల్ల వెంటనే శక్తి లభిస్తుంది. వ్యాయామం చేసే ముందు లేదా తర్వాత వెలగపండు తినడం వల్ల అలసటను తగ్గించుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వెలగపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలోని తెల్ల రక్త కణాలను ఉత్తేజపరుస్తుంది, తద్వారా ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి వెలగపండు సహకరిస్తుంది. చర్మం– జుట్టు ఆరోగ్యానికి: వెలగపండు చర్మం , జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, తద్వారా చర్మం యవ్వనంగా, కాంతివంతంగా ఉంటుంది. మొటిమలు,మచ్చలు, ముడతలు వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో వెలగపండు సహాయపడుతుంది. అలాగే, వెలగపండు జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి కూడా తోడ్పడుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి,జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణ: వెలగపండు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. మధుమేహంతో బాధపడుతున్న వారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, మధుమేహ రోగులు వెలగపండును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: వెలగపండు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం పొందవచ్చు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: వెలగపండు రక్తపోటును తగ్గించడంలో,కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలోని యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. వెలగపండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీనిలోని పొటాషియం, కాల్షియం, ఇనుము వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని వివిధ విధులకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. వెలగపండును ఎలా తీసుకోవాలి? వెలగపండును అనేక విధాలుగా తీసుకోవచ్చు. ఈ పండును పగలగొట్టి గుజ్జును నేరుగా తినవచ్చు. దీని రుచి కొంచెం పుల్లగా, తియ్యగా ఉంటుంది . అంతే కాకుండా ఈ పండు గుజ్జును నీటిలో కలిపి జ్యూస్ లాగా తయారుచేసుకొని తాగవచ్చు. ఇది వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. వెలగపండుతో పచ్చడి కూడా చేసుకోవచ్చు. ఇది అన్నం, చపాతీ, ఇడ్లీ వంటి వాటితో చాలా రుచిగా ఉంటుంది ఈ పండు గుజ్జును పెరుగులో కలిపి రైతా తయారుచేసుకోవచ్చు. ఇది వేసవిలో చల్లగా,రుచిగా ఉంటుంది. వెలగపండు రుచి కొంచెం విభిన్నంగా ఉండవచ్చు కానీ దాని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. ఈ వేసవిలో వెలగపండును తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోండిదాని ఆరోగ్య ప్రయోజనాలను పొందండి. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఇది ఒక రుచికరమైన, సహజమైన మార్గం.

# జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో లింగపాలెంకు చెందిన ఇడుపులపాటి నాగరాజు కు గోల్డ్ మెడల్



**సత్తుపల్లి ఏప్రిల్ 16:**ఈ నెల పదమూడవ తేదీ ఆదివారం జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లింగపాలెం గ్రామానికి చెందిన ఇడుపులపాటి మల్లయ్య,జగన కుమారి ల కుమారుడు ఇడుపులపాటి నాగరాజు సత్తుపల్లి పట్టణంలో ఉన్న స్థానిక జయశ్రీ జిమ్ తరపున పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని 1 మరియు 3 ప్లేస్ లలో గోల్డ్ మెడల్ సాధించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ ఛాంపియన్ షిప్ నుండి స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కు సెలెక్ట్ ఐనందుకు లింగపాలెం గ్రామానికి చెందిన పెద్దలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మరియు జయశ్రీ జిమ్ కోచ్ జొన్నలగడ్డ శ్రీకాంత్ తదితరులు ఇడుపులపాటి నాగరాజు కు అభినందనలు తెలిపారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జిల్లా చేగుంట, 16:**చేగుంట మండలం చందాయి పెట్ గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ కే పి సిబ్బంది మాట్లాడుతూ, ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని,ధాన్యాన్ని శుభ్రంగా తాలు లేకుండా చేసి 17% తేమ ఉండేటట్లుగా చేసుకొని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులను కోరారు, ప్రభుత్వం ప్రకటించిన 500,రూపాయలు బోనస్ ప్రతి రైతు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి ఏ అవుబోతు స్వామి యాదవ్, ఎర్ర కవిత,, ఐకేపీ కమిటీ మెంబెర్స్ బుడ్డ సంతోష, శిలా విరమణి,బాస రాజు,దప్పు కుమార్,బజారు స్వామి గౌడ్, ఆనందాస్ ఆంజనేయులు, దండు యాదగిరి, అయిండ్ల రమేష్, ఎర్ర గొల్ల మధు , జూగంటి శోభన్, బాలమల్లు,అవుబోతు రవి,ఎర్రగుళ్ల ఆంజనేయులు,నిరుడి ప్రవీణ్, నవీన్, రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కార్డియాలాజిస్ట్ రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల**

:ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న ప్రముఖ కార్డియాలాజిస్ట్ ఐకాన్ అఫ్ హెల్త్ కేర్ అవార్డు గ్రహీత రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు నేరేడుచర్ల పీహెచ్సి నందు ఇన్పేషంట్ లకు పండ్లు పంపిణి చేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి గా ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న డాక్టర్ కరుణాకర్ ఎంతోమంది హృదయాలను వెలిగిస్తునటువంటి సేవ దృక్పథం కలిగినటువంటి వ్యక్తి అని తాను మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యఅధికారి పున్న నాగిని,షిరిడీ సాయి సేవ ఆశ్రమం చైర్మన్ దేవరశెట్టి వెంకన్న, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, బచ్చలకూరి శ్రీనివాస్ (డాల్ఫిన్) నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, దిరావత్ శివనాయక్ తదితరులుపాల్గొన్నారు

# మహిళ' అంటే అసలైన అర్థం ఇదే .. సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

'మహిళ' అనే పదానికి అర్థం ఏంటో యూకేలోని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 'మహిళ'అంటే చట్టపరంగా ఇదే అర్థం వస్తుందని పేర్కొంది. ఒక మహిళను చట్టపరంగా ఎలా నిర్వచించాలన్న దానిపై యూకే సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అమ్మాయిలుగా పుట్టినవారికి మాత్రమే చట్టప్రకారం, లింగపరంగా మహిళల గుర్తింపు దక్కుతుందని యూకే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. స్కాట్ లాండ్ ప్రభుత్వం VS ఓ మహిళా గ్రూప్ కేసులో భాగంగా యూకేలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది. ఎన్నో ఏళ్లపాటు సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత ఈ తీర్పు వెల్లడైంది. సమానత్వ చట్టం–2010 ప్రకారం 'స్త్రీ' 'లింగం' అనే పదాలు పుట్టుకతో అమ్మాయిలుగా పుట్టినవారిని, పుట్టుకతో ఏ లింగానికి చెందినవారు అన్న విషయాలను మాత్రమే సూచిస్తాయని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. లింగమార్పిడి చేయించుకున్నంత మాత్రాన మహిళ కాదని ఈ మేరకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. లింగ గుర్తింపు సర్టిఫికెట్(జీఆర్‌సీ)తో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు లింగ ఆధారిత రక్షణ హక్కు కలిగి ఉంటారని స్కాట్ లాండ్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయితే, ట్రాన్స్ జెండర్ లకు రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి లార్డ్ హెూడ్జ్ తెలిపారు. 'లింగం' అనే పదం అర్థాన్ని లండన్ కోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో వెల్లడించారు. పుట్టుకతో వచ్చే లింగం గుర్తింపా? లేక 2004 లింగ గుర్తింపు చట్టం ప్రకారం లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తులు పొందే సర్టిఫికెట్ ఆధారంగా లభించే న్యాయపరమైన గుర్తింపా? అన్నది సుప్రీంకోర్టు తేల్చింది. ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తులు) విషయంలో ఈ తీర్పు స్పష్టతనిచ్చింది. ఒకే లింగానికే(ఆడ లేదా మగ) చెందిన స్థలాలు, సేవలు, సమాన వేతనాలు, ప్రసూతి విధానం, క్రీడా కార్యక్రమాలు వంటివాటిపై ఈ తీర్పు ప్రభావం చూపొచ్చని నిపుణులు అంటున్నారు.

# కంట్లో పదునైన నొప్పి.. కారణాలివే కావచ్చు.. నిర్లక్ష్యం చెయ్యొద్దు!

తీవ్రమైన కంటి నొప్పి వెనుక కారణం ఇదే కావచ్చు కొన్ని రకాల తలనొప్పులు కూడా విపరీతమైన కంటి నొప్పికి కారణమవుతాయి. అందులో క్లస్టర్ తలనొప్పి ఒకటి. కంట్లో విపరీతమైన నొప్పికి క్లస్టర్ తలనొప్పి కూడా కారణం కావచ్చు. సైనస్ తలనొప్పి, మైగ్రేన్ తలనొప్పి, హైపర్ టెన్షన్ తో వచ్చే తలనొప్పి ఇలా రకరకాల తలనొప్పులు కూడా కంటిపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ తలనొప్పుల కారణంగా కూడా కన్ను చుట్టూ, కన్ను వెనక కేంద్రీకృతమై ఉన్న భాగం ప్రభావితం అవుతుంది. క్లస్టర్ తలనొప్పి ప్రభావం కళ్ళపైన తీవ్రమైన బాధాకరమైన నొప్పి పదునైన కత్తిపోటు లాగా అనిపిస్తుంది. కొంతమందిలో ఇది నెలలు, సంవత్సరాల పాటు కూడా కొనసాగుతుంది. ఈ క్లస్టర్ తలనొప్పిని అసలు నిర్లక్ష్యం చేయకూడదు. క్లస్టర్ తలనొప్పి ప్రతిరోజు ఖచ్చితమైన సమయంలోనే వస్తుంది. ఈ తలనొప్పితో సరిగ్గా నిద్ర కూడా పట్టదు. నిద్ర భంగం అవుతూ ఉంటుంది. క్లస్టర్ తలనొప్పి వచ్చినవారికి కళ్ళ పైన ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కళ్ళలో ఈ లక్షణాలు ఉంటే క్లస్టర్ తలనొప్పి కావచ్చు కళ్ళు వాపు రావడం,కళ్ళు ఎర్రబడడం, రెప్పలు వాలిపోవడం,నీరు కారడం,ముక్కు కారడం,

## సంగంబండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభంచేసిన మార్కెట్ కమిటి ఛైర్మెన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి



**నారాయణపేట జిల్లా :**ఈ సందర్భంగా రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం క్వింటాలుకు 2320 చెల్లిస్తున్నట్లు తెలిపారు కొనుగోలు చేసే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చుసుకో వాల్సిందిగా సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో, రాములు సార్, పిఎసి ఎస్, డైరెక్టర్ మహాదేవప్ప మరియు గ్రామ పెద్దలు యువకులు రైతులు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

## ధన్వాడ నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన ఎన్.రాజాశేఖర్ గారిని ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది




**నారాయ ణపేట జిల్లా :**ఇట్టి కార్యక్రమంలో గున్ముకుల మాజీ ఎంపీటీసీ డి.సుధీర్ కుమార్ రావు గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కే.శివరెడ్డి గారు, టౌన్ ప్రెసిడెంట్ డి.మల్లేష్ గౌడ్ గారు, బీ.సీ సేల్ అద్యక్షుడు వడ్ల శాంతి కూమార్ గారు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చాకలి చంద్రశేఖర్ గారు,జుట్ల సత్యనారాయణ గౌడ్ గారు, టీ.ఎస్ గౌడ్ గారు,లంకాలా గోపాలయ్య గారు,కర్రె నర్సింహులు ,గుండు బాలయ్య మేస్త్రి,బీఆర్ఎస్ యువ జన విభాగం నాయకులు కృష్ణ దాస్, ఇర్ఫాన్,వీరేష్ గౌడ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అదరోహించాలని క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో పట్టుదలతో విద్యనభ్యసించి భావి భారత పౌరులుగా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు , సందీప్ కుమార్, ఆదిలక్ష్మి,సారిక,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలించిన హృదయం. అందించెను దాతృత్వం

- **మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్**
- **రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత**
- **కుటుంబ పెద్ద ఇంటికే పరిమితమవటంతో ఆర్థికంగా నలిగిన కుటుంబం**
- **ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు**



**మరిపెడ :**రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు.. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు.. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి. ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్త వద్దకు చూసుకోవాలిగా పరిస్థితి. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నరేష్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నరేష్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాల శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ



**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట మండల ంలోని ఎ క్లాస్ పూర్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలవ్యాధి శిబిరాన్ని నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా హాజరై జెడి ఈశ్వర్ రెడ్డి శిబిరాన్ని ప్రారం భించారు. సుమారు 120 పశువుల కుటీకలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిరుద్ , వి ఏ కృష్ణశ్రీ, , గోపాలమిత్ర మాసప్ప , బి.కె నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**కురవి :**మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని కురవి మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ సంగెం నాగరాజు కూతురు శ్రీ ధరణి వివాహ వేడుక మహబూబాబాద్ ,డోర్నకల్ రోడ్ లోని,రవిచంద్ర కన్వెన్షన్ లో జరుగగా, ఈ యొక్క వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులు శ్రీ ధరణి- రవిచంద్ర లకు సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న కురవి మండల మాజీ ఎంపీపీ పద్మ రవి నాయక్, కురవి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తోట లాలయ్య,జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, బోడ శ్రీను నాయక్,నెహ్రూ నాయక్,అల్లూరి కిషోర్ వర్మ, మన్యు ప్యాట్నీ, రాజు నాయక్, సూరయ్య, బద్రు, బాదే నాగయ్య ,కల్లెపు శ్రీను,బస్వ శ్రీను,తదితరులు తదితరులు

## ఈ నెల 27 న ఎల్కతుర్తి లో గులాబీ జాతరకు ప్రజలు,కార్యకర్తలు తరలిరావాలి



**హనుమకొండ :**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఈనెల 27 న నిర్వహించనున్న గులాబీ పార్టీ పాతికేళ్ళ భారీ బహిరంగ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ అన్నారుబుధవారం ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్ విలేకరులతో మాట్లాడారు బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తరలిరానున్నట్లు సత్యవతి రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ భారీ బహిరంగ సభ దిగ్విజయం కావడం ఖాయం అని అన్నారు తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి.తెచ్చి చూపించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామీగా నిలిపిన ఘనత తమ అధినేత కెసిఆర్ కి దక్కుతుందని సత్యవతి రాథోడ్ వివరి ంచారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని సత్య వతి రాథోడ్ విమర్శించారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలు అయి ందని అన్నారు ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటములు సహజం అని,

ప్రజల మద్దతుతో తిరిగి అధి కాం౦లోకి వస్తామని మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,గ్యాదరి బాలమల్లు, నాగుర్ల వెంకటేశ్వర్లు, తదితరులు

## నేడు కొడంగల్ నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా మద్దూరు మండలం ఎన్నిక మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ప్రారంభించనున్న మంత్రి**






**/మద్దూరు, నారాయణపేట జిల్లా ( ఏప్రిల్ 16) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి చట్టం అమలు కొరకు రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టులుగా ఎన్నుకోబడిన నాలుగు మండలాల్లో నారాయణపేట జిల్లా సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లోని మద్దూరు మండలం ఒకటి కావడంతో మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ఈరోజు భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించడానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటిస్తున్నట్టు ఆయన వ్యక్తిగత సహాయకులు పి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం హైదరాబాద్ హిమాయత్ సాగర్ లోని ఆయన నివాసం నుండి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 9 గంటలకు ఖాజీపూర్ చేరుకుంటారన్నారు. అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని భూ భారతి పోర్టల్ ను ప్రారంభించి 11:30 కు హైదరాబాద్ కు బయలుదేరుతారు అన్నారు.

## పోషణ్ పక్షం పోషకాహారం సదస్సు



**షాద్ నగర్ ఏప్రిల్16:**బుధవారం రంగారెడ్డి జిల్లా దూస్ కల్ గ్రామపంచాయితీ హెల్త్ సబ్ సెంటర్ నందు పోషణ్ అభియాన్ లో (08.04. 2025 నుండి 22.04 2025) లో భాగంగా పోషణ్ పక్షం కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. దీనిలో భాగంగా పోషకాహారం , ఉబకాయం, పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాల గురించి వివరంగా తెలియపర్చారు. 1000 రోజులు (ప్రెగ్నెన్సీ కన్ఫర్మేషన్ నుండి పసిబిడ్డ వయస్సు 2 ఏళ్ళు అయ్యేదాకా) పోషకాహారం గర్భిణీలు, బాలింతలు %డ% పసిపిల్లలు తప్పక తీసుకోవడం గురించి మరియు అంగన్వాడీ టీచర్లు నిర్వహించే పోషణ్ ట్రాకర్ యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గర్భిణీలకు, బాలింతలకు మరియు పసిపిల్లలకు అందించే పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వారికి మెరుగైన పోషణ అందించే మార్గాల గురించి వివరించారు.ఇట్టి కార్యక్రమంలో సూపర్ వైజర్ జయలక్ష్మి, సబ్ సెంటర్ డాక్టర్ శ్వేత,ఏ ఎన్ ఎమ్ గౌసియా, అంగన్వాడీ టీచర్లు పద్మ, అమృత, ఆశాలు యాదమ్మ, జ్యోతి, ఆయాలు పార్వతమ్మ, సుజాతలు మరియు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పినపాక మండలంలోని నాణ్యతలేని సిసి రోడ్లపై ఫిర్యాదు చేసిన జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం



**: పినపాక :** పినపాక మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో 2025 సంవత్సరంలో సిసి రోడ్లు సంబంధిత కాంట్రాక్టర్లు పోసినారు. :నెల రోజులకే బీటలు పడి పగిలిపోయినాయని పినపాక మండల జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్ అన్నారు. రోడ్లు పోసి నాలుగు నెలలు గడుస్తున్నా సిసి రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ పోయలేదని, నాసిరకంగా పోసినటువంటి సిసి రోడ్లకు బిల్లులు నిలుపుదల చేయాలని స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.నాణ్యతలేని సిసి రోడ్లు పోసి ప్రజాదానం దుర్వినియోగం చేసిన కాంట్రా క్టర్లపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం, ఆదివాసి సేన డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలోజాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘంభద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగొగ్గల ఆర్కే దొర, ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, ఆదివాసి సేనపినపాక మండల అధ్యక్షులు సోలం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**మద్దూరు, (ఏప్రిల్ 16) :** భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టుగా మద్దూరు మండలం ఎన్నికైనందున ప్రజలకు అవగాహన కల్పించేందుకు మద్దూరు మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో గురువారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామంలోని రెండు స్థలాలను చూసిన కలెక్టర్ మండల పరిషత్ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలంలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా గురువారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టును మండలంలోని ఖాజీపూర్ లో ప్రారంభించనున్నారు. అందుకోసం కలెక్టర్ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రిచే ప్రారంభించే భూ భారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డిఓ రామచందర్ నాయక్, మద్దూరు మండల తహాసిల్దార్ మహేష్ గౌడ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ శిక్తా పట్నాయక్



**మద్దూరు, (ఏప్రిల్ 16) :** మద్దూరు మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు పరిశీలించారు. కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారని నిర్వాహకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమను కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని ఆమె ఆదేశించారుకొనుగోలు చేసిన ధాన్యాన్ని టాగ్ చేసిన మిల్లుకు రవాణా చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంకు తూర్పార పట్టి, ఆర పోసి,తాలు,మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.అకాల వర్షాలు కురుస్తున్నదున రైతులు

ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లెగడ్డ గ్రామంలో ఏర్పా టు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి అక్కడి నిర్వాహకులకు వరి కొను గోలుకు సంబంధించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, తహాసిల్దార్ మహేష్ గౌడ్, రెవెన్యూ, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ జితేష్ పాటిల్ కు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలని అత్యంగా ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ దళిత సంఘాలు ఆధ్వర్యంలో బుధవారం శాలువ గజ మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబి.శౌరి, దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వందలాది మందితో కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 8 లక్షలకు పైగా నిధులతో సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ తోడ్పాటుతో బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిచ్చెనను ఏర్పాటు చేయడం జరిగిందని అదే విదంగా అంబేద్కర్ భవన్ కి నిధులు కేటాయించి సంఘాల ద్వారా అంబేద్కర్ భవన్ ను ఉపయోగంలోకి తేవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి, కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, తాండ్ర వెంకటేశ్వర్లు, హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, కాకెళ్ళి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, సబ్బారావు నాగేందర్(బుస్సి), చదలవాడ సూరి, కూరపాటి రవీందర్, మందా సాంబయ్య, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీరీ కుర్రాడితో లవ్ ఎఫైర్, నెక్లెస్ తో కంఫర్మ్ చేసిన ఖుషి కపూర్



అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్ ఇద్దరి బాలీవుడ్ లో రాణిస్తున్నారు. పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ ఆల్రెడీ స్టార్ గా ఎదిగింది. పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇక చిన్న కుమార్తె ఖుషి కపూర్ మాత్రం ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తూ గుర్తింపు పొందుతోంది. జాన్వీ, ఖుషి కపూర్ ఇద్దరూ తరచుగా వార్తల్లో నిలుస్తూ ఉంటారు. జాన్వీ కపూర్ లవ్ ఎఫైర్ గురించి ఆల్రెడీ వార్తలు వచ్చాయి. శిఖర్ పహారియాతో జాన్వీ రిలేషన్ లో ఉంది. తాజాగా ఖుషి కపూర్ ప్రేమాయణం కూడా బయట పడింది. ఒక కశ్మీరీ కుర్రాడితో ఖుషి కపూర్ రిలేషన్ లో ఉంది. ఈ విషయాన్నీ ఖుషి కపూర్ పరోక్షంగా అంగీకరించింది. ఖుషి కపూర్ సోషల్ మీడియాలో తాజాగా కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో ఆమె అందమైన నెక్లెస్ ధరించి కనిపిస్తోంది. అని రాసి హార్ట్ సింబల్ తో ఉన్న నెక్లెస్ అది. అందులో అంటే వేదాంగ్ రైనా. ఈ యువ నటుడు బాలీవుడ్ లో జిగ్రా చిత్రంతో గుర్తింపు పొందాడు.

# వీడికంటే అందగాడివా.. వివరాలు అడిగిమరీ నడిరోడ్డులో చిరంజీవిని అవమానించిన వ్యక్తి



మెగాస్టార్ చిరంజీవి ఇండస్ట్రీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినిమా రంగంలో రాణించేందుకు చిరంజీవి చెన్నై వెళ్లారు. అవకాశాల కోసం చిరు చేయని ప్రయత్నం అంటూ లేదు. చెన్నైలో ఫిలిం ఇన్స్టిట్యూట్ కోర్సులో కూడా చేరారు. అక్కడ తనకి ఎదురైన అవమానాన్ని చిరంజీవి ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేశారు. ఫిలిం ఇన్స్టిట్యూట్ దగ్గర్లో పాండి బజార్ ఉండేది. అందరూ అక్కడికి సాయంత్రం వెళ్ళేవాళ్ళు. అక్కడ ఉన్న వారంతా దాదాపుగా సినిమా రంగంలో రాణించాలని వచ్చినవాళ్ళే. చిరంజీవి ఒక సాయంత్రం అక్కడికి వెళ్లారట. ఒక వ్యక్తి చిరంజీవిని పిలిచి ఏంటి.. ఇన్స్టిట్యూట్ లో జాయిన్ అయ్యావా ? హీరో అయిపోదామనే అంటూ వెకిలి నవ్వు నవ్వాడు. తన పక్కన ఉన్న వ్యక్తిని చూపిస్తూ.. వీడు చూడు ఎంత అందంగా ఉన్నాడో.. చాలా రోజులుగా ట్రై చేస్తున్నాడు. వాడికే ఛాన్సులు రావడం లేదు. వీడికంటే అందగాడివా నువ్వు అని ఎగతాళి చేశారు. అంతటితో ఆగలేదు. ఎవరైనా ఇండస్ట్రీలో తెలిసినవాళ్ళు ఉన్నారా అని అడిగారు.. లేదు అని చెప్పా. కులం ఏంటి అని అడిగారు.. నా కులం చెప్పాను. ఆహా.. అయితే అన్ని సర్దుకుని వెళ్ళిపో. ఇక్కడ నువ్వు సర్వైవ్ కావడం కష్టం అని అన్నారు. అతను అలా మాట్లాడడంతో చాలా బాధపడ్డాను, ఏంటి నేను ఇక్కడ రాణించలేనా అనే అనుమానం మొదలైంది. వెంటనే నాకు ఇష్టమైన ఆంజనేయ స్వామిని తలుచుకుని ధైర్యం తెచ్చుకునేవాడిని. ఆ సంఘటన తర్వాత ఇంకెప్పుడూ తాను పాండీ బజార్ వైపు వెళ్ళలేదు అని చిరంజీవి తెలిపారు. ఆ తర్వాత చిరంజీవికి పునాదిరాళ్ళు, ప్రాణం ఖరీదు లాంటి చిత్రాల్లో అవకాశాలు వచ్చాయి. ప్రాణం ఖరీదు ముందుగా విడుదలయింది. చిన్న చిన్న పాత్రలు చేస్తూ.. డ్యాన్స్ లో తన ప్రతిభ చూపిస్తూ చిరంజీవి ఇండస్ట్రీ దృష్టిలో పడ్డారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీ 200 కోట్ల క్లబ్ లో అజిత్ సినిమా.. తలకెక్కించుకోవద్దు అంటూ డైరెక్టర్ కి వార్నింగ్



అజిత్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా తమిళనాడులో 100 కోట్లు ,ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల రూపాయల వసూళ్లు సాధించిందని పంపిణీదారులు అధికారికంగా ప్రకటించారు. 'మార్క్ ఆంటోనీ' చిత్రంతో 100 కోట్ల వసూళ్లు సాధించిన దర్శకుడు ఆదిక్ రవిచంద్రన్, మొదటిసారి అజిత్‌తో కలిసి 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో కథ, లాజిక్‌లను పక్కన పెడితే అజిత్ అభిమానులు కోరుకునే అన్ని అంశాలు ఉన్నాయి. ఈ చిత్రం అభిమానుల అంచనాల నడుమ ఏప్రిల్ 10న విడుదలైంది.తమిళనాడులో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' 100 కోట్ల వసూళ్లు:మొదటి రోజే ఈ చిత్రానికి అన్ని వర్గాల ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల రూపాయల వసూళ్లు సాధించిందని చెబుతున్నారు. తమిళనాడులో మాత్రమే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' 100 కోట్ల వసూళ్లు సాధించిందని, ఈ చిత్రాన్ని తమిళనాడులో విడుదల చేసిన రోమియో పిక్చర్స్ సంస్థ ప్రకటించింది. ఈ వార్త అజిత్ అభిమానులను ఉత్సాహపరిచింది. చిత్ర బృందం కూడా సంతోషంగా ఉంది.అజిత్ సలహా:చిత్ర విజయం గురించి ఆదిక్ రవిచంద్రన్‌తో మాట్లాడిన అజిత్, "ఈ విజయాన్ని తలకెక్కించుకోకుండా తదుపరి చిత్రంపై దృష్టి పెట్టమని సలహా ఇచ్చినట్లు" ఆదిక్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అజిత్ తదుపరి చిత్రానికి కూడా ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని సమాచారం. ప్రస్తుతం కార్ రేసు కోసం పారిస్‌లో ఉన్న అజిత్ చెన్నైకి తిరిగి వచ్చిన తర్వాత, ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించనున్న తన తదుపరి చిత్రంలో చేరతారని భావిస్తున్నారు.యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఆదిక్ రవిచంద్రన్:అజిత్‌తో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాన్ని పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఆదిక్ రవిచం ద్రన్, తన తదుపరి చిత్రాన్ని ఎలాంటి కథాంశంతో తెరకెక్కిస్తారనే ఆసక్తి నెలకొంది. తమిళనాడు కాకుండా ఆంధ్ర ప్రదేశ్, కేరళ వంటి రాష్ట్రాల్లో గుడ్ బ్యాడ్ అగ్లీ అనుకున్నంత వసూళ్లు రాబట్టలేదని చెబుతున్నారు.దీర్ఘ విరామం తర్వాత అజిత్‌కు భారీ విజయాన్ని అందించిన ఈ చిత్రం 300 కోట్ల వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రంలో అజిత్ సరసన త్రిష నటించగా, ప్రసన్న, సునీల్, ప్రియా వారియర్, అర్జున్ దాస్ వంటి పోషించారు.

# పునీత్ రాజ్ కుమార్ పై నితిన్ హీరోయిన్ ఎమోషనల్ కామెంట్స్



రణవిక్రమ సినిమా ద్వారా కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టిన అదా శర్మ, కేరళ స్టోరీతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. రణవిక్రమ సినిమాకి 9 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా పునీత్ రాజ్‌కుమార్ గురించి మాట్లాడారు. పేస్‌బుక్‌లో రణవి క్రమ సినిమా పాటని షేర్ చేసిన అదా శర్మ, పునీత్ రాజ్‌కుమార్ తనకి స్ఫూర్తి అని, అప్పుతో నటించిన అనుభవాలను పంచుకున్నారు.9 ఏళ్ళ క్రితం కన్నడ సూపర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ సరసన నటించానని అదా శర్మ చెప్పారు. బెంగళూరులో అప్పు హోర్డింగ్‌లు చూసి ఆశ్చర్యపోయానని అన్నారు.పునీత్ రాజ్‌కుమార్ దయగల వ్యక్తి అని, అభిమానులను కలిసేవారని, సమయపాలన పాటించేవారని, అద్భుతంగా డ్యాన్స్ చేసేవారని అదా శర్మ అన్నారు.కన్నడ రాకపోవడంతో పునీత్ రాజ్‌కుమార్ తన కోసం విషయాలను అనువదించేవారని, కుటుంబం గురించి ప్రేమగా మాట్లాడేవారని అదా శర్మ చెప్పారు.పునీత్ రాజ్ కుమార్ నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నానని, ఇప్పటికీ వాటిని ఫాలో అవుతున్నానని అదాశర్మ అన్నారు పునీత్ రాజ్‌కుమార్‌కి, దర్శకుడు పవన్ ఒడయార్ కి ధన్యవాదాలు తెలిపారు అదా శర్మ.తెలుగులో అదాశర్మ నితిన్ హార్ట్ ఎటాక్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది.

## రిలీజ్ కు ముందే 'హరిహర వీరమల్లు' సంచలన రికార్డు.. తెలుగు సినిమా చరిత్రలోనే తొలిసారి




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తెలుగు రాష్ట్రాల్లో ఓ సంచలనం. ఆయన సినిమా కోసం కోట్ల మంది అభిమానులు ఎదురుచూస్తూ ఉంటారు. పవన్ కల్యాణ్ మూవీస్ నుంచి చిన్న అప్డేట్ వచ్చినా మెగా ఫ్యాన్స్ కు పండగే. ప్రస్తుతం ఆయన చేతి నిండా సినిమాలు ఉన్నాయి. ఓ పక్క ఓజీ, మరో పక్క హరిహర వీర మల్లు చిత్రాలు షూటింగ్ జరుపుకొం టున్నాయి. మరోపక్క పవన్ కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం కావడంతో రాష్ట్రాభివృద్ధిలో బిజీగా ఉన్నారు.అయితే పవన్ కల్యాణ్, క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' ఇందులో యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా కనిపించనున్నాడు. అయితే దీనిని భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాత ఏ ఎమ్ రత్నం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇక షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతుంది.అయితే రిలీజ్ కు ముందే 'హరిహర వీరమల్లు' సంచలన రికార్డు నమోదు చేసింది. ఈ సినిమా విడుదలకు ముందు 11 సార్లు వాయిదా పడి తెలుగు సినిమా చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. మే 9న విడుదల కావాల్సిన ఈ చిత్రం మళ్లీ వాయిదా పడినట్లు సమాచారం. ఈ మూవీని మే 30 న కానీ జూన్ మొటటివారంలో గానీ విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. అతి త్వరలో దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. అయితే ఓ సినిమా తెలుగు సినీ చరిత్రలో ఇన్ని సార్లు వాయిదా పడటం ఇదే తొలిసారని సోషల్ మీడియా కోడై కూస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఇక దీన్ని చూసిన మెగా ఫ్యాన్స్ పవర్ స్టార్ అంటే మినిమమ్ ఉంటది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# రీరిలీజ్ సినిమాలతో మళ్లీ మొదలైన ఫ్యాన్ వార్

2011లో వెంకట్ ప్రభు దర్శకత్వంలో వచ్చిన మాస్ సినిమా మంకాత. త్రిష హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో అర్జున్, లక్ష్మీ రాయ్, అంజలి తదితరులు నటించారు. దయానిధి అళగిరి, వివేక్ రత్నవేల్ నిర్మాతలు. ఈ సినిమా అజిత్ పుట్టినరోజు సందర్భంగా రీ-రిలీజ్ అయ్యింది.అజిత్ కెరీర్‌లో బిగ్ బ్రేక్ ఇచ్చిన సినిమాల్లో బిల్లా ఒకటి. 2007లో విడుదలైన ఈ చిత్రం 2023 ఏప్రిల్ 25న రీ-రిలీజ్ అయ్యి మంచి ఆదరణ పొందింది. విష్ణువర్ధన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రభు, రెహమాన్, నయనతార, నమిత తదితరులు నటించారు. ఎల్. సురేష్, అబ్దుర్రహ్మాన్ నిర్మాతలు.అజిత్ పుట్టినరోజు సందర్భంగా రీ-రిలీజ్ అయిన మరో సినిమా ధీనా. 2001లో ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 100 రోజులకు పైగా ఆడింది. అజిత్ సరసన లైలా నటించగా, సురేష్ గోపి, బాలాసింగ్, వైష్ణవి, నగ్మా తదితరులు నటించారు. ఈ సినిమా రీ-రిలీజ్‌లో కూడా మంచి ఆదరణ పొందింది.ఇక విజయ్ సంగతి చూస్తే.. 2004లో దర్శకుడు తరణి దర్శకత్వంలో విజయ్ నటించిన సినిమా గిల్లి. తెలుగు లో మహేష్ బాబు నటించిన ఒక్కడు సినిమాకు ఈసినిమా రీమేక్‌గా తెరకెక్కింది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటించింది. విజయ్‌కు 50 కోట్ల వసూళ్లు తెచ్చిపెట్టిన ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ విలన్‌గా నటించారు. ఈ సినిమా రీ-రిలీజ్‌లో 32 కోట్లకు పైగా వసూలు చేసింది.విజయ్ రెండో రీ-రిలీజ్ సినిమా ఖుషి. ఎస్.జె.సూర్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విజయ్, జ్యోతిక జంటగా నటించారు. కాలేజీ



ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్ కుమార్, శిల్పా శెట్టి, ముంతాజ్ తదితరులు నటించారు. మంచి వసూళ్లు సాధించిన ఈ చిత్రం గిల్లి వసూళ్లను అధిగమించలేకపోయింది. 2005లో విడుదలై మంచి ఆదరణ పొందిన విజయ్ సచిన్ సినిమా రీ-రిలీజ్‌కు సిద్ధమైంది. తాను వి క్రియేషన్స్ బ్యానర్‌పై జాన్ మహేంద్రన్ నిర్మించిన ఈ సినిమా, 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 18న రీ-రిలీజ్ కానుంది. విజయ్ సరసన జెనీలియా నటించింది. వడివేలు కామెడీ ఈ చిత్రానికి హైలైట్ గా నిలిచింది. అయితే ఈ హీరోల సినిమాలు రిలీజ్ అయినప్పుడు ఫ్యాన్ వార్ కామన్ గా జరిగేది. ఇక రీరిలీజ్ ల టైమ్ లో కూడా ఇద్దరు హీరోల ఫ్యాన్స్ సోసల్ మీడియా వార్ జరుగుతూనే ఉంది.

# పూనకాలు పక్కా.. 'కేజీఎఫ్ 3' ముహూర్తం ఫిక్స్ చేసిన రాకీ భాయ్

కన్నడ రాకింగ్ స్టార్ యష్.. రాకీ భాయ్ గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం అక్కర్లేదు. భారతీయ సినిమా చరిత్రలో గుర్తుండిపోయే సినిమాల్లో కేజీఎఫ్ కూడా ఒకటి. బాహుబలి తరువాత అంతటి భారీ హిట్ కైవసం చేసుకుంది ఈ సినిమా. 2018 లో కన్నడ పరిశ్రమ నుంచి ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి పాన్ ఇండియా వైడ్ మంచి సక్సెస్ ని అందుకున్న సినిమా కేజీఎఫ్-1. ఆ తరువాత 2022 లో వచ్చిన సెకండ్ పార్ట్ ఎంతటి హిట్ అయ్యిందో సపరేట్ గా చెప్పనవసరం లేదు. 1500 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన టాప్ ఇండియన్ మూవీలలో ఒకటిగా నిలిచింది.ఈ సినిమా థియేటర్లలో విడుదలై ఏప్రిల్ 14, 2025 కి మూడేళ్లు




పూర్తయ్యింది. ఈ క్రమంలోనే హోంబలే ఫిల్మ్స్ ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. సుమారు 3 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో కేజీఎఫ్ చాప్టర్ 2లోని బెస్ట్ విజువల్స్ అన్నింటినీ కలిపి మిక్స్ చేశారు. ఈ వీడియో చివర్లో 'కేజీఎఫ్ ఛాప్టర్ 3' గురించి హింట్ అదిరిపోయే హింట్ ఇచ్చారు మేకర్స్. దీంతో కేజీఎఫ్ ఛాప్టర్ 3 త్వరలోనే రాబోతుందని అభిమానులు ఉత్సాహంతో ఊగిపోతున్నారు.

# మహేష్‌బాబు విషయంలో బాగా హర్ట్ అయిన రాజమౌళి



దర్శక ధీరుడు రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ.1500 కోట్ల బడ్జెట్ తో ప్రపంచస్థాయి నాణ్యతతో పాన్ వరల్డ్ సినిమా తీస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తయ్యే సమయానికి బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మహేష్ బాబు తొలిసారిగా రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్నారు. వచ్చే ఏడాది చివరకు లేదంటే 2027లో సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది. అలాగే రెండు భాగాలుగా సినిమా వస్తుందంటున్నారు. ఎంతోమంది హీరోలు రాజమౌళి దర్శకత్వంలో చేయడానికి ఎదురుచూస్తుంటారు. కానీ ఇప్పుడు మహేష్ బాబుకు ఆ అవకాశం దక్కింది.అందుబాటులో లేకపోవడం ఆయనకు నచ్చలేదుఅయితే ప్రస్తుతం మహేష్ బాబు ఇటలీ వెళ్లి వచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తన కుటుంబ మహేష్ బాబుకు ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861